జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528



కృష్ణ | మంగళవారం 9 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక : 167 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**9 మంది దుర్మరణం**

**స్టీల్ ప్లాంట్‌లో ఎస్ఎంఎస్-2, ఎస్టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో ప్రమాదం**

**ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు**

**అమరావతి**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం 4:15 గంటల ప్రాంతంలో ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగడంతో ఈ ఘటన జరిగింది. 1500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా, 11 మందికి గాయాలయ్యాయి. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో ఉద్యోగులు, కార్మికులు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మృతులు అప్పారావు, ప్రభాకర్‌రావు, కృష్ణ, రమణ, త్రినాథ్, గోల్డ్ కుమార్, అప్పలరాజు, భానుకుమార్, రామనాథ్?గా అధికారులు గుర్తించారు. వీరిలో ఆరుగురు ఉద్యోగులు కాగా ముగ్గురు ఒప్పంద కార్మికులని తెలిపారు. గాయపడిన రావూరి - మిగతా3లో

# భూ రికార్డుల్లో అక్రమాలను ప్రక్షాళన చేస్తున్నాం

- గత ప్రభుత్వంలో భూసర్వేలో అవకతవకలు చేశారు
- విధ్వంస పాలన పరిణామాలేంటో గత ప్రభుత్వంలో చూశామన్న సీఎం చంద్రబాబు
- భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది
- బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూములను సర్వే చేశాం
- రాష్ట్రానికి పెట్టుబడులు పెరిగిపోతున్నాయి
- 20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి



**అమరావతి**

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం భూ రికార్డుల్లో అక్రమాలను ప్రక్షాళన చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో భూముల సమస్యలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఏపీని బ్రిటిష్ వాళ్లు పాలించారు కాబట్టే ఇవి తక్కువగా ఉన్నాయని, తెలంగాణలోని నిజాం పాలనలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. నిజాం పాలనలో చాలామందికి ల్యాండ్స్ రిజిస్ట్రేషన్లు చేసేవారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ నియోజకవర్గ పరిధిలోని సిద్ధాంతంలో ఏర్పాటు చేసిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు రైతులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన పాసు పుస్తకాలను అందజేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని చంద్రబాబు - మిగతా3లో



## జూలైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

- కేంద్రమంత్రి పీయూష్ గోయెల్
- గత కొన్ని వారాలుగా ఇరుదేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయి
- అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉంది
- ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి

## సంక్షోభం వల్లే ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యమైంది

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి
- ఇటీవలే పెరిగిన గృహ వినియోగ వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధర
- ఈ పెంపుపై కేంద్ర ప్రభుత్వం కూడా బాధపడుతోందన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



# గొడ్డలి పార్టీ రాష్ట్రానికి చేటు



- కూటమి సర్కారే మళ్లీ మళ్లీ రావాలి
- నంద్యాలలో 'ప్రజా పాలనకు రెండేళ్లు' విజయోత్సవ సభ
- రాయలసీమలోని ప్రతి సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేస్తామని పయ్యావుల వెల్లడి
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి


**అమరావతి**

ఏపీలో కూటమి ప్రభుత్వం అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉద్ఘాటించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రానికి, సమాజానికి హానికరమని ఆయన విమర్శించారు. "గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్, కూటమి పార్టీ అగైన్ అండ్ అగైన్" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. నంద్యాల వేదికగా జరిగిన 'ప్రజా పాలనకు రెండేళ్లు' కార్యక్రమంలో - మిగతా3లో



## 'ఐక్యతతో డీలిమిటేషన్ బిల్లును ఓడించాం

- ఇకపై అదే పోరాటాన్ని కొనసాగించాలి'
- ఇండియా కూటమి మీటింగ్‌లో ఖర్గే
- ఇండి కూటమి సమావేశం
- ప్రారంభోన్యాసం ఖర్గే కీలక వ్యాఖ్యలు
- కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు



## ఇరాన్, ఇజ్రాయెల్ ఘర్షణపై భారత్ ఆందోళన

## ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్

# నోటీసులివ్వండి



- అధికారులకు పవన్ ఆదేశం
- గోదావరి నది కాలుష్యంపై సమీక్ష నిర్వహించిన పవన్
- నిర్దేశిత పరిమాణం కంటే ఎక్కువ రసాయనాలు కలుస్తున్నాయని నివేదికలో వెల్లడి
- ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశించిన పవన్

**అమరావతి**

గోదావరిలో కాలుష్యాన్ని వదులుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాడు సేకరించిన నమూనాలను ప్రయోగశాలలో పరీక్షించిన అనంతరం వచ్చిన నివేదికలన పవన్ పరిశీలించారు. ఆపై ఈ నివేదికలపై రాజమహేంద్రవరం జిల్లా అధికారులతో వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలిందన్నారు. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నెలకు ఒకసారి నమూనాలు సేకరిస్తున్నట్లు అధికారులు బదులు ఇచ్చారు. మరి అలాంటప్పుడు ఇంత కలుషితమవుతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదని పవన్ అధికారులను అడిగారు. ఏం చేస్తున్నారు?: అంతేకాకుండా వెంటనే ఆంధ్ర పేపర్ మిల్స్ - మిగతా3లో

# రైతులకు ఎరువుల పంపిణీ వేగంగా చేయండి

- కౌలు రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- కృత్రిమ కొరత, మళ్లింపులను అరికట్టేందుకు విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి**

రాష్ట్రంలో ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రూపొందించిన ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థను విజయవంతంగా అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను - మిగతా3లో

# ఆదర్శ పాఠశాల బయాలజీ ల్యాబ్‌కు రాష్ట్ర పరిశీలకుల ప్రశంసలు





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం, ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల, పాతపట్నం లో జరుగుచున్న ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమంను పరిశీలించడానికి రాష్ట్ర స్థాయి పరిశీలకులు సృజన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని జీవశాస్త్ర ప్రయోగశాలను పరిశీలించి, అందులో బోటనీ ఉపాధ్యాయులు బల్లెడ అప్పలరాజు మాస్టారు చిత్రించిన జీవశాస్త్ర చిత్రాలు, అమర్చిన శాస్త్రవేత్తల చిత్రాలు, హెర్బేరియం, ప్రయోగశాల నిర్వహణ, విద్యార్థుల అభ్యాసానికి అనుగుణంగా రూపొందించిన నమూనాలు, బోధన-అభ్యాస వనరులు మరియు శాస్త్రీయ ప్రదర్శనలను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె.వి. రత్నకుమారి గారి నాయకత్వంలో నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలను ప్రశంసించిన పరిశీలకులు, జీవశాస్త్ర ప్రయోగశాల అభివృద్ధి కోసం బోటనీ ఉపాధ్యాయుడు బల్లెడ అప్పల రాజు చేసిన కృషిని ప్రత్యేకంగా కొనియాడారు. ఈ పర్యటనలో ఎస్ సి ఇ ఆర్ టి రాష్ట్ర పరిశీలకులు సృజన్ కుమార్ , జిల్లా దీక్ష కోఆర్డినేటర్ శ్రీ బి. రాజేశ్వరరావు , మండల విద్యాశాఖ అధికారి తిరుమలరావు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర పరిశీలకులు శ్రీ సృజన్ కుమార్ వ్యక్తిగతంగా ఇంటర్మీడియట్ పరీక్ష విధులలో ఉన్న బోటని ఉపాధ్యాయులు అప్పల రాజు మాస్టారు ను ఫోన్ ద్వారా సంప్రదించి, జీవశాస్త్ర ప్రయోగశాల నిర్వహణ, విద్యార్థుల అభ్యాస ఫలితాలు మరియు వినూత్న బోధనా విధానాలను అభినందిస్తూ, "ఈ బయాలజీ ల్యాబ్ రాష్ట్రంలోని అత్యుత్తమ ప్రయోగశాలలలో ఒకటి" అని ప్రశంసించారు. ఈ గుర్తింపు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బల్లెడ అప్పల రాజు తెలిపారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు



**బనగానపల్లె :జూన్ =8 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్( ఏపీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ జి .మద్దయ్య యాదవ్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, రాయితీల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు .అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ,పక్క గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులో మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి ,సూర్య నర సింహారెడ్డి, కార్యదర్శి షాషావలి, మండల గౌరవ అధ్యక్షులు ఎం రఘురామిరెడ్డి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య ఉపాధ్యక్షులు నేను సైతం మధు ప్రధాన కార్యదర్శి సూర్య రాజేష్ సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, వెంకట రాముడు, జర్నలిస్టులు టీవీ5 సుబ్బయ్య, ఆర్ టి వి ఓబులేసు, బాలయ్య, మనోహర్, కుమారస్వామి, ఈ. వెంకటరమణ గౌడ్, దస్తగిరి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి, ట్రాఫిక్ కార్యాలయాలను ఏర్పాటుచేయాలి: సిపిఐ ఎంఎల్ లిబరేషన్




**గోపవరం జూన్ 8 ప్రజా జ్యోతి న్యూస్...,...** ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్న ట్రాఫిక్ సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలి. డి.ఎస్.పి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కొరకు ఉన్నతాధికారులను కలవబోతున్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ బృందం. అభివృద్ధి చెందుతున్న బద్వేల్ పట్టణంలో డిఎస్పి కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను తక్షణమే ఏర్పాటు చేసి వాహనదారుల సహనాన్ని పరీక్షిస్తున్న ట్రాఫిక్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాల ండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం స్థానిక భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు జకరయ్యులు మాట్లాడుతూ, కాలజ్ఞాని బ్రహ్మంగారు చెప్పిన విధంగా బద్వేల్ పట్టణం బస్తీగా మారిందని ఎక్కువ వాహనాలు కలిగిన జనాభా ఉండడంవల్ల ట్రాఫిక్ సమస్యతో ప్రజలు నిత్యం సతమతమవుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికే అనేక పోరాటాలు చేసిన ట్రాఫిక్ సమస్య కు సరైన మార్గం దొరకడం లేదు అందుకే ఈ ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కారం చూపాలని మేము డిమాండ్ చేస్తున్నాం అందుకు సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ మీ మామొదటి అడుగు తో ముందుకు సాగి ఈ సమస్యకు పరిష్కారం కొరకు త్వరలో పై అధికారులును కలవబోతున్నాము అని ఆయన అన్నారు.

# తొలగించిన మెడికల్ శానిటేషన్ కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం-ఎఐటీయుసి




**మెడికల్ కాంట్రాక్టు శానిటేషన్ కార్మికుల కడుపులు కొట్టిన పద్మావతి ఏజెన్సిని రద్దు చేయాలి-**

**పద్మావతి మెడికల్ ఏజెన్సీ యజమాని భాస్కర్ నాయుడుపై, సబ్ కాంట్రాక్టర్ తరుణ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**నంద్యాల:జూన్=08 ప్రజాజ్యోతి** నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా కార్యక్రమంలో డిమాండ్ చేసిన ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి. సుంకయ్యలి 50 సంవత్సరాలు పూర్తి అయ్యాయని నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో తొలగించిన 13 మంది మెడికల్ శానిటేషన్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని,138 జీవో ప్రకారం 18,600 కనీసం వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,పద్మావతి మెడికల్ ఏజెన్సీ ని రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ కార్మికులతో కల్సి ఎఐటియుసి నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ప్రజా సమస్య పరిస్కారం వేదికలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఎఐటియుసి కార్యదర్శి సుంకయ్య,ఎఐటియుసి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి. శ్రీనివాసులు, ధనుంజయ్, డిప్యూటీ కార్యదర్శి భూమని శ్రీనువాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి,మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు తులషమ్మ,తొలగించబడిన కార్మికులు సులోచన, రమణమ్మ, రాజమ్మ, సునీత, సరస్వతి, వెంకటేశ్వరమ్మ, నాగేంద్రమ్మ, లక్ష్మి నరసమ్మ, హరి ప్రియా, లక్ష్మీదేవి, వెంకటలక్ష్మమ్మ లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని ఆర్డీవో ను కోరిన దివ్యాంగుల హక్కుల పోరాట సాధన సమితి



**గుంతకల్లు జూన్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణం మరియు మండలంలో దివ్యాంగులకు కాలనీ ఏర్పాటు చేయాలని సోమవారం ఆర్ డి ఓ కార్యాలయం నందు గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ కి దివ్యాంగుల హక్కుల పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల పోరాట సాధన సమితి పట్టణ అధ్యక్షురాలు గుంతకల్లు పద్మ మాట్లాడు తూ గుంతకల్లు పట్టణ మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దాదాపు 2000 మందికి పైగా దివ్యాంగులు ఉన్నారని వారికి ఉండడానికి ఇల్లు లేక వారు దయనీయమైన జీవితాన్ని గడుపుతున్నారని వారి స్థితిగతులను గమనించి ఆర్ డి ఓ పెద్ద మనసుతో వారికి ఇంటి స్థలాలు కేటాయించడం తో పాటు ఇల్లు నిర్మించుకు నేందుకు సహకరించాలని అలాగే వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని విన్నవిం చుకోవడం జరిగింది. సాను కూలంగా స్పందించిన ఆర్డిఓ తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సాధన సమితి కార్యదర్శులు శోభ, గౌరీ, రాజా,తదితరులు పాల్గొన్నారు.

# వలిమా వేడుకలకు హాజరైన బీసీఇందిరారెడ్డి



**బనగానపల్లె :జూన్=08 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం శివనంది నగర్ ప్రాంతానికి చెందిన శ్రీ షేక్ అబ్దుల్ కరీమ్ గారి ఆహ్వానం మేరకు స్థానిక యం యస్ ఫంక్షన్ హాల్ నందు వారి కుమారుడి వలిమా వేడుకకు హాజరై దుల్హా దుల్హన్ లను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఈ కార్యక్రమంలో బీసీ అబిమానులు టిడిపి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

# జనతా వారధి ప్రోగ్రాం



**బనగానపల్లె :జూన్ ప్రజాజ్యోతి** జనతా వారధి ప్రోగ్రాం లో,, బీజేపీ ముఖ్య నాయకులతో కలిసి,, ప్రజల సమస్యలను,, అధికారుల దృష్టి కీ తీసుకోని పోవడం జరిగినది,, రెవిన్యూ మరియు ఇతర సమస్యలు పార్టీ కీ ప్రజలకి ప్రభుత్వ నికి వారధి గా పని చేస్తున్నటువంటి సైనికులు బీజేపీ సైనికులు,, ఇ కార్యక్రమం లో పాల్గొనటువంటి ముఖ్య నాయకులకు పేరు పేరు నా నా ధన్యవాదములు మీ సోదరి ,, మీ శ్రేయోభిలాషి, మీ షైక్ చాందిని బీజేపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గ.

# సోమవారము 8వ తేదీ బహుళ అష్టమి, మృగశిర కార్తి కాలభైరవ స్వామికి విశేష పూజలు



**నంద్యాల చిన్న (కందుకూరు) ప్రజాజ్యోతి: జూన్=08**పవిత్రమైన రోజుసందర్భంగా చిన్న కందుకూరు గ్రామంలో వెలిసిన కాలభైరవ స్వామికి, కాళికామాత అమ్మవారికి ఉదయం అధిక సంఖ్యలో భక్తులు,మహిళా మాతృ మూర్తులు చేత అభిషేకాలు, విశేష పూలలంకరణ జరిగినది భక్తులకు తీర్థప్రసాదాలు మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ దేవాలయ కమిటీ నిర్వహకులు నిర్వహించారు శ్రీరామ దండు భజన సంఘం (పుల్లయ్య), చింతకుంట దేవాలయ పురం సంజీవరాయ భజన సంఘం వారు కలసి భజన చేశారు, చిన్న కందుకూరు గ్రామ ప్రజలు మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మునిసిపల్ కమిషనర్ హరినాథ్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం






**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 8 (ప్రజా జ్యోతి)** ద్వేల్ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ కమిషనర్ హరినాథ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరినాథ్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగ ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించాలని సూచించారు. అనంతరం యోగ శిక్షకులు అమరనాథ్ గారి మార్గ దర్శకత్వంలో వివిధ యోగాసనాలు మరియు ప్రాణా యామాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, స్వర్ణ వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# 50 సంవత్సరాలు పూర్తయ్యాయనే కారణంతో పారిశుద్ధ్య కార్మికులను తొలగించడం అన్యాయం

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**

**మదనపల్లి జూన్ 08 ప్రజా జ్యోతి** మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను 50 సంవత్సరాలు పూర్తయ్యాయనే నిబంధన పేరుతో విధుల నుంచి తొలగించడం తీవ్ర అన్యాయమని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ అన్నారు. ఈ సమస్యపై సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఆసుపత్రి పరిశుభ్రత, రోగుల సేవల కోసం ఎన్నో సంవత్సరాలుగా శ్రమిస్తున్న కార్మికులను ఒక్కసారిగా విధుల నుంచి తొలగించడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తక్కువ వేతనాలతో, క్లిష్ట పరిస్థితుల్లో సేవలు అందిస్తున్నారని, వారికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించకుండా తొలగింపులకు పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు. తొలగించిన కార్మికులను వెంటనే యథావిధిగా విధుల్లోకి తీసుకుని వారి జీవనోపాధిని కాపాడాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మి పార్వతి, లలిత, రాజేశ్వరి, గుంటమ్మ, కృష్ణవేణి అలివేలు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు




# నెల్లూరు పట్టణములో మిత్ర మండలి ఆధ్వర్యములో ఘనంగా అమ్మకు పాదాభివందనం కార్యక్రమం





**చాగలమర్రి , జూన్ 08(ప్రజాజ్యోతి న్యూస్) ;** నెల్లూరు పట్టణములో ఘనంగా నిర్వహించిన శెట్టిగుంట రోడ్డు పప్పుల వీధిలో ముక్కాల ద్వారకానాథ్ మరియు వారి మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగిన అమ్మకు పాదాభివందనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పాల్గొన్నారు. ప్రతి బిడ్డకు అమ్మ విలువ తెలియాలని, అమ్మను ఇంతగా గౌరవించాలి అనే ఆలోచన ప్రతి బిడ్డకు కలగాలని కోరారు. అమ్మ గురించి ఎన్ని మాటలు మాట్లాడాలన్నా మాటలు చాలావు అన్నారు. మాటలు నేర్పిన అమ్మ గురించి.. మనం ఏమని మాట్లాడగలుగుతాం అని అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం ముక్కాల ద్వారకానాథ్ మిత్ర మండలి వారి ఆలోచనకు అభినందనలు తెలిపారు. వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరం నాటికి 3,333 మందితో ఈ కార్యక్రమం జరపటం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించటానికి ముఖ్య కారణం అయినా ముక్కాల ద్వారకానాథ్ మిత్రమండలి మహిళా విభాగానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల సుష్మ , ముచ్చర్ల సుమ ఆశ్రిజతో పాటు పలు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు. ముచ్చర్ల సుష్మ మాట్లాడుతూ తల్లి.. బిడ్డ అనురాగం చూడటం నిజంగా చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన కార్య నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.


## ఎస్ఐఆర్ వర్క్‌షాప్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు జూన్ 08(ప్రజాజ్యోతి):** స్థానిక ఆర్ బి అతిథి గృహంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (ూ×=) వర్క్‌షాప్ మరియు కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మండలం క్లస్టర్లు 3, 4, 5, గోనెగండ్ల మండలం క్లస్టర్ 6, 8 మరియు నందవరం మండలం 1, 2 పరిధిలోని యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాం), వార్డు/గ్రామ నాయకులు మరియు కుటుంబ సాధికార సారథులతో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌లో ఎమ్మెల్యే ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. బీఎల్‌ఏల బాధ్యతలు, ఓటర్ల ధృవీకరణ విధానం, మైటీడీపీ యాప్‌లో వివరాల నమోదు మరియు నవీకరణ అంశాలను వివరించారు. దీని ద్వారా ఓటరు జాబితాల్లో మరింత పారదర్శకత మరియు ఖచ్చితత్వం తీసుకురావచ్చని పేర్కొన్నారు. జూన్ 14వ తేదీ నుండి ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని బీఎల్‌ఏలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు టీడీపీ పరిశీలకులు పి ముని శేఖర్ రెడ్డి, మండలాల అధ్యక్షులు వెంకటేష్, గోనెగండ్ల అధ్యక్షులు తిరుపతయ్య నాయుడు, పార్టీ కమిటీ సభ్యులు, క్లస్టర్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## జిల్లా ఎస్పీని ఆశ్రయించిన దళిత వృద్ధుడు.

కులం పేరుతో దూషిస్తూ అవమానించడమే కాకుండా తన పొలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర పడుతున్నారని దళిత వృద్ధుడి ఆవేదన.



**నంద్యాల:జూన్=08 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండలం మజార కొట్టాలపల్లి గ్రామంలో నివాసం చేస్తున్న ఐదుమల్లి అబ్రహం అలియాస్ నరసింహుడు అను నేను ఎస్సీ మాల కులముకు చెందిన పేద వాడిని నాకు భార్య ఆరు మంది సంతానం మనమండ్లు ఉన్నారు. మా ఊరి పొలిమేర పరిధిలో 1363 సర్వే నెంబర్ లో 1993 వ సంవత్సరంలో నీరుకట్టుగా ఉన్న నాకు ప్రభుత్వం 2 ఎకరాల పొలాన్ని ఇచ్చింది. ఆ పొలంలో చెట్లు తొలగించి మోద్దులు తీసివేసి గుట్టలుగా ఉన్న పొలాన్ని చదును చేసి సాగులోకి తెచ్చుకునేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేశాను. సుమారు 6 సంవత్సరాల క్రితం నా పొలాన్ని కొనుగోలు చేస్తామని థామస్ ఒక ఎకరా, పెద్దన్న ఎకరా మొత్తం రెండే ఎకరాలు కొనుగోలు చేస్తామని నమ్మబలికి నాతో స్టాంపు పేపర్ పై ఖరారు రాయించుకున్నారు. ఖరారు రాయించుకున్న సమయం నుండి నేటి వరకు నాకు చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ ఉంటే నా పొలములోకి నేను దిగి ట్రాక్టర్ కొట్టించాను. నేను సాగులోకి దిగానని పెద్దన్న పెద్దన్న కొడుకులు మళ్ళీ, శివ మరియు తామస్ లు తెలుసుకొని నన్ను మాల లంజాకొడకా మాల పెళ్లాని దేంగా చంపుతామని మట్టిలో బూడుస్తామంటూ వృద్ధుడైన నన్ను ఏమాత్రం జాలీ దయ కనికరం చూపకుండా కులం పేరుతో దూషించి అవమానపరిచి దౌర్జన్యానికి పాల్పడ్డారు. తెలుగుగంగ కాలువకు అతి సమీపంలో ఉన్న నా పొలం విలువైనది. కావడంతో వారి దృష్టి నా పొలంపై పడింది వారు నా పొలాన్ని 10 లక్షలకు ఖరారు చేసుకుని ఏమాత్రం నా చేతికి డబ్బులు ఇవ్వకుండా ఖరారు వాళ్ళ దగ్గరే ఉంచుకొని నన్ను మాల లంజా కొడకా అని తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కావున దొరవారు న్యాయ న్యాయాలు విచారించి చిలకపాటి పెద్దన్న మరియు అంగిరెడ్డి థామస్ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి నాకు తగిన రక్షణ కల్పించి నా పొలము జోలికి వాళ్ళు రాకుండా తగిన న్యాయం చేయాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీకి అర్జీ ద్వారా విన్నవించుకున్నారు.

## విజయమ్మ పార్థివదేహాన్ని కి నివాళులు అర్పించిన యువ నేత సిబి. మంజునాథ్ రెడ్డి



**గుంతకల్లు జూన్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని సంసోన్ పురంలో ఉన్న వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి భవన్న అమ్మ విజయమ్మ మరణిం చిన విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సీబీ.మంజునాథ్ రెడ్డి వారి స్వగృహంకు వెళ్లి విజయమ్మ పార్థివదేహాన్ని కి పూలమాల లు వేసి నివాళులు అర్పించటం జరిగింది. వారితో పాటు వైస్సార్సీపీ 18వ వార్డ్ ఇంచార్జ్ వీరన్న,1వ వార్డ్ రాజేష్,15వ వార్డ్ ఇంచార్జ్ జాన్, యూత్ వింగ్ అధ్యక్షు లు అబ్దుల్ బాసీత్, బిఎంవిటీ మస్తాన్, పార్టీ నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంతకల్ మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు జూన్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, పెయింట్ షాప్ సీఎమ్ దాదా కుమార్తె వలిమా వేడుక సోమవారం బళ్లారి పట్టణంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి వారి ఆహ్వానం మేరకు గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించా రు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు, బంధుమిత్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులకు మోసం చేసింది జగన్మోహన్ రెడ్డి

**పరిశ్రమ లుచంద్రబాబు నాయుడు గారు తీసుకుని వస్తే తరిమేసిన వైసిపి నాయకులు**

**మెగా డీఎస్సీ పై వైసిపి నాయకులు మాట్లాడుతున్న తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి**

**గాజుల ఖాదర్ బాషా.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**



**రాయచోటి జూన్ 08 ప్రజా జ్యోతి** ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఏటా నూతన సంవత్సర క్యాలెండర్ను రిలీజ్ చేశారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. సోమవారంనాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోసపూరిత పార్టీ వైసీపీ పార్టీ అని చల్లని పార్టీకి సోకులు ఎక్కువ అన్న చందంగా వైసీపీ నాయకులు డీఎస్సీ పై రాద్ధాంతం సరి కాదు అని గాజుల ఖాదర్బాషా తీవ్రంగా దుయ్యబట్టారు గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఇచ్చిన మాట ప్రకారంగా అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నిర్వహించి 16347 పోస్టులను భర్తీ చేసిన ఘనత కూటమిప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు జాబ్ క్యాలెండర్ ద్వారా పదివేల ప్రభుత్వ పోస్టులను భర్తీచేసిన ఘనత కూడా నారా లోకేష్ బాబు గారికి దక్కుతుందని తెలిపారు విద్యార్థులకు మంచి విలువలతో కూడిన విద్యను ప్రభుత్వ కాలేజీల్లో ఇస్తున్నందుకు ఓర్వలేక గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ కళాశాల లలో అధ్యాపకులకు అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి వారికి నాడు నేడు పనులతో హింసించి పూర్తిగా విద్యను నాశనం చేశారని పిల్లలు కూడా ప్రభుత్వ కళాశాలలు వదిలి ప్రైవేటు కళాశాలలకు వెళ్లి అడ్మిషన్లు అయిన సంగతి గుర్తుకు లేదా అని సూటిగా ప్రశ్నించారు ఇప్పుడు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల మంచి మార్కులు సంపాదించి కార్పొరేట్ కళాశాలలకు దీటుగా నిలబడ్డారంటే దాని వెనుక ఉన్న కృషి గౌరవ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు గారిదే అని తెలిపారు. మరొ కపక్కనిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని గౌరవ ముఖ్యమం త్రివర్యులు శ్రీ నారా చంద్ర బాబునాయుడు మరియు మం త్రివర్యులు నారా లోకేష్ బాబు ఇరువురు విదేశాలకు వెళ్లి పారిశ్రామి కవేత్తలను కలిసి పరిశ్రమలు తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం లో పారిశ్రా మికవేత్తలు వైసీపీ నాయకుల యొక్క దౌర్జన్యాలతో వారిపై దాడులు చేసినందుకు ఎన్నో పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి అని తెలిపారు చంద్రబాబు నాయు డు గారి కృషితో కియా సంస్థను స్థాపించడం వల్ల వేల మందికి ఉద్యోగాలు లభించాయిఅని తెలిపారు ఇప్పటి కైనా మాటలు మాని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కూటమి ప్రభుత్వం ప్రజల కోసం నిత్యం శ్రమిస్తుంటే దానికి ఓర్వలేక విషపూరితంగా మాట్లాడటం సబబు కాదని వారికి హెచ్చరించారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పన కోసం అనంతపురం జోనల్ సమావేశాన్ని విజయవంతం చేద్దాం

**బి యస్ పి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు యుగంధర్**



**మదనపల్లి జూన్ 08 ప్రజా జ్యోతి** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ గారి ఆదేశాల మేరకు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న అనంతపురంలో నిర్వహించనున్న రాయలసీమ జోనల్ సమావేశాన్ని విజయవంతం చేయడానికి అన్నమయ్య జిల్లా పార్టీ యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధమవుతోందని బీఎస్పీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు యుగంధర్ తెలిపారు. జిల్లా కేంద్రమైనటువంటి మదనపల్లెలో పార్టీ కార్యాలయంలో జరిగినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మతం మారిన కారణంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హక్కులు నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీలకు లభించే అన్ని రాజ్యాంగబద్ధ హక్కులు, రిజర్వేషన్లు అందేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతపురంలో జరగనున్న రాయలసీమ జోనల్ సమావేశానికి సంబంధించి అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించామని, సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా చైతన్య కార్యక్రమాలు, జోనల్ సమావేశానికి భారీగా ప్రజలను తరలించే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని ఐదు నియోజకవర్గాల అధ్యక్షులు, ఇన్చార్జీలు, జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు జోనల్ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.దళితులు, వెనుకబడిన వర్గాలు మరియు మైనారిటీల హక్కుల సాధన కోసం బహుజన్ సమాజ్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ మిద్దేపల్లె బాలాజీ, జిల్లా మహిళా కన్వీనర్ సంధ్య, తంబళ్లపల్లె ఇన్చార్జి మల్లికార్జున్, అసెంబ్లీ అధ్యక్షులు సోమశేఖర్, రాయచోటి అసెంబ్లీ అధ్యక్షులు నాగేశ్వర్, పట్టణ అధ్యక్షులు మహేష్, పుంగనూరు అసెంబ్లీ అధ్యక్షులు అంజి, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

## 'ఏ పి ఏ ఐ ఎం ఎస్ - 2.0' యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ

**------ మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్**

**యాప్ పనితీరు, ఎరువుల పంపిణీ విధానంపై సిబ్బంది,డీలర్లకు శిక్షణ**



**హోళగుంద, జూన్ 08,ప్రజా జ్యోతి న్యూస్ -** రైతులకు యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ వ్యవస్థ' (ఏ పి ఏ ఐ ఎం ఎస్ - 2.0) యాప్ను అందుబాటులోకి తెచ్చిందని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ తెలిపారు. సోమవారం హోళగుంద మండలం లోని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి మరియు ప్రైవేట్ ఎరువుల డీలర్లకు ఈ యాప్ పనితీరు, ఎరువుల పంపిణీ విధానంపై ప్రత్యేక శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా ఎరు వుల పంపిణీకి సంబంధించిన నిబంధనలను వివరించారు.

**ఓటీపీ ఆధారిత పంపిణీ:**

రైతులు రైతు సేవ కేంద్రాలు లేదా ప్రైవేట్ డీలర్ల వద్దకు వెళ్లినప్పుడు, వారి ఆధార్ నంబర్కు లింక్ అయిన మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. దాన్ని నమోదు చేసిన తర్వాత, రైతు భూమి వివరాలు మరియు విస్తీర్ణం ఆధారంగా యాప్ లోనే ఎరువులను కేటాయిస్తారు.

**మూడు విడతల్లో అవకాశం:**

యాప్లో రైతు భూ విస్తీర్ణాన్ని బట్టి చూపించే మొత్తం ఎరువులను మూడు విడతల్లో విక్రయదారుల నుండి తీసుకోవచ్చు.

**20 రోజుల గడువు:**

ఒకసారి యూరియా లేదా డీఏపీ తీసుకున్న తర్వాత, రైతు మళ్లీ ఎరువులు పొంద డానికి కనీసం 20 రోజుల వ్యవధి ఉండాలి.

**అదే రోజు నమోదు తప్పనిసరి:**

రైతులకు విక్రయించిన ప్రతి ఎరువుల బ్యాగు వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన యాప్తో పాటు, కేంద్ర ప్రభుత్వ డి బి టి యాప్లోనూ అదే రోజు తప్పనిసరిగా నమోదు చేయాలి. నిబంధనలను అతిక్రమించి ఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు పాల్పడే ప్రైవేట్ డీలర్లు మరియు ఆర్బీకే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ పరిధిలోని ఆర్ ఎస్ కె సిబ్బందిని కలిసి, యాప్లో తమ పేర్లు, వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో వెంటనే సరిచూసుకోవాలనీ సూచించారు.సిబ్బంది అందరూ ఈరోజు రాత్రి లోపు యాప్లో రైతుల డేటాను 100% ధృవీకరణ పూర్తి చేసి, ప్రైవేట్ డీలర్ల మ్యాపింగ్ను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ విరూపాక్షి, ప్రైవేట్ డీలర్లు కాళికా ప్రసాద్, ప్రతాప్, లింగప్ప, రామిరెడ్డి మరియు మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

## బాబోయ్ కరెంటు కోత...!



**ప్రజా జ్యోతి - రాజుపాలెం,** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో కరెంట్ కోతలతో ప్రజల వనికి పోతున్నారు.అసలే మండుట ఎండాకాలం కావటం కరెంటు కోతల అంతరాయం వలన ఫ్యానులు తిరగక ఏసీలు పనిచేయక చిన్నలు పెద్దలు ముఖ్యముగా వృద్ధులు అల్లాడిపోతున్నారు దానికి తోడు అగ్నికి వాయువుతోడైనట్టు నిన్న రాత్రి సుమారుగా 11 గంటల నుండి తెల్లవారి 6 గంటల వరకు భారీ వర్షం దంచుకొట్టింది గ్రామంలో ఎక్కడ చూసినా బీకరఉరుములు,మెరుపులు, తీవ్ర గాలులు కారణంగా కరెంటు అంతరాయం కలిగింది , ఒక్కసారిగా గ్రామం అంతా చీకటమయం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఒక చాట ఉన్న మనిషి మరోచోటికి వెళ్లాలంటే కదల లేని పరిస్థితి కళ్ళు కనిపించని కారు చీకటి తెల్లవారు వరకు బిక్కు బిక్కు మంటూ ఎదురు చూడడం జరిగింది. కావున ఇప్పటికైనా ఎలక్ట్రికల్ అధికారులు గ్రామ కరెంటు కోతలపై సాధ్యమైనంత వరకు అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సమాజ సేవ పట్ల ఆసక్తి కలిగిన స్టాఫ్ నర్సలు ఉచిత సేవకై నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆహ్వానము

**గుంతకల్లు జూన్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని నారాయణ చారిటబుల్ ట్రస్ట్ (రిజిస్ట్రేషన్ నెంబర్: 130/2023) వారి ఆధ్వర్యంలో పేద మరియు నిరుపేద ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య సేవలు ప్రతి శనివారం మరియు ఆదివారం నిర్వహించబడుతున్నాయి. సమాజ సేవ చేయాలనే మనసున్న స్టాఫ్ నర్సలు మా సేవా కార్యక్రమాల్లో భాగస్వా ములు కావాలని హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తు న్నామని. మీ విలువైన సేవల ద్వారా గ్రామీణ మరియు పట్టణ ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఆరోగ్య సహాయం అందించవచ్చు. ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, పేద రోగులకు సేవలు, మానవతా దృక్పథం తో సేవ చేసే అవకాశం "మీ సేవ -- పేద మరియు నిరుపేద ప్రజలకు ఆరోగ్యం, పైన ఉండే టువంటి ఆశ." సమాజ సేవ పట్ల ఆసక్తి కలిగిన స్టాఫ్ నర్సలు ముందుకు వచ్చి ఈ మహోన్నత కార్యక్రమంలో సేవలు అందించేందుకు ముందుకు రావాలని నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆహ్వానిస్తూ కోరుచు న్నాము. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9866141779.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు జూన్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని చైత్ర ఫంక్షన్ హాల్ నందు ముస్లిం మైనారిటీ నాయకులు రఫీ చెలెళ్లు వివాహ రిసెప్షన్ వేడుకకు మాజీ ఎమ్మెల్యే గాది లింగప్ప కుమారుడు వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు (చిన్న బాబు) హాజరై నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించాడు.

## రాయచోటి పట్టణం ప్రధాన కూడళ్ళు మరియు డివైడర్ సుందరీకరణ కార్యక్రమంనకు భూమి పూజ చేసిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి జూన్ 08 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ నందు గల ప్రధాన కూడళ్లను మరియు డివైడర్ ను ఆధునిక పద్ధతిలో సుందరంగా తయారు చేయుటకు తలపెట్టిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటి అధికారులకు మరియు కాంట్రాక్టర్ కు పనులు నాణ్యంగా మరియు వేగవంతంగా పూర్తి చెయ్యాలి అని ఆదేశించారు.

# అధికారుల సహకారంతో మండలం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు

**ప్రజా ప్రతినిధులు, ప్రజా జ్యోతి జూన్ 8** ఎంపీపీ చీర్ల. సురేష్ యాదవ్ చెన్నారు. గడిచిన సంవత్సరంలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని అందుకు ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని మండల పరిషత్ అధ్యక్షులు చీర్ల .సురేష్ యాదవ్ అన్నారు సోమవారం మండల సభ భవన్ నందు ఎంపీపీ చీర్ల. సురేష్ యాదవ్ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారు 3 సచివాలయం నందు అధికారులు ఎవరూ ఉండడం లేదని విద్యార్థులకు స్కూలు తెరిచే సమయంలో కుల ధ్రువీకరణ పత్రము, ఇన్కమ్ సర్టిఫికేట్ ఇతర సర్టిఫికెట్లకు సచివాలయం వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో లేకపోవడం ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు అందుబాటులో ఉండి విద్యార్థుల కు కావలసిన సర్టిఫికెట్లు మంజూరు చేయాలని వారు కోరారు. ఎంఈఓ సునీత మాట్లాడుతూ స్కూల్ తెరిచిన వెంటనే విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ డ్రెస్, బుక్స్, నోట్ బుక్స్, షూ విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఉపాధిహామీ అధికారి మాట్లాడుతూ శైలజ మండలం లో ఒక కోటి నలభై లక్షలు పనులు జరిగాయని అన్నారు. కొలతల మేర కు ఉపాధి హామీ కార్మికులకు వేతనం చెల్లించడం జరుగు తుందని అన్నారు వ్యవసాయ అధికారి శ్రీదేవి మండలంలో పండ్ల తోటలు వేసేందుకు 25 ఎకరాల వరకు మంజూరు చేయడం జరుగు తుందని అన్నా రు. రైతులు ఇంట్రెస్ట్ ఉండి ముందుకొస్తే వారికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నా రు. అన్ని మండలాల్లో సొ సైటీ ద్వారా ఎరువులు సప్లై చేస్తున్నారని నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి చెన్నారు మండలంలో కూడా అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ మండలంలో జిల్లాస్థాయిలో యోగ కార్యక్రమం విజయవంతంనకు ప్రతి ఒక్కరు.




# నంద్యాలలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రసంగం

**నంద్యాల: జూన్=8 ప్రజాజ్యోతి** గొడ్డలి పార్టీ విధ్వంసంతో గత ఐదేళ్లు రాక్షస పాలన సాగింది. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో వికాస పాలన సాగుతుంది ప్రజలు అరాచక పాలన చూసి, కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు కట్టబెట్టారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలు నెరవేస్తున్నాం గత పాలకులు రాష్ట్రాన్ని అనాధగా మారిస్తే నేడు స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతున్నాము సూపర్ సిక్స్ అమలు సాధ్యం కాదని ప్రతిపక్షాలు అంటే అమలు చేసి చూపించాం. పింఛన్ 3000 నుంచి 4 వేలకు పెంచం స్త్రీ శక్తి పథకంతో మహిళామ్మతల్లులకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం గతంలో తల్లికి వందనం పథకం ఇద్దరు పిల్లలకు ఇస్తామని మోసం చేశారు.. నేడు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తున్నాం రైతులందరికీ అన్నదాత సుఖీభవ అందజేస్తున్నము గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ ను పూర్తిగా నిర్వీర్యం చేశారు. గ్రామాల్లో కనీసం తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదు గ్రామాల్లో దాదాపు 4 వేల కిలోమీటర్ల సీసీ రహదారులు నిర్మించాం గతంలో తలెత్తుకు తిరిగే ఆర్ బి శాఖను తలదించుకునేలా చేశారు 6 నెలల్లో 27 వేల కిలోమీటర్ల రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దాం 3 వేల కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నాం గత ప్రభుత్వంలో పోర్టులు ,ఎయిర్ పోర్టుల అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదు దీంతో సీఎం చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత తిరిగి వాటికి వాటిని పట్టా లెక్కించారు అసలు గొడ్డలి పార్టీ నాయకుడికి నిజాయితీ ఉందా సంపూర్ణ మద్యపానం నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతామని సిగ్గు లేకుండా ఎలా ఓట్లు అడిగారు ఇద్దరు పిల్లలకి తల్లికి వందనం ఇస్తామని చెప్పి ఆడపడుచులను మోసం చేశారు. 16 వేల డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తే కరపత్రికను అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారు. టీచర్ ఉద్యోగాలు పొందిన వారి మనోభావాలు దెబ్బ తినేలాగా, వారి కృషిని అవమానించేలా వైసిపి వ్యవహార శైలి ఉంది. 6000 కానిస్టేబుల్ ఉద్యోగాలు అందించాం త్వరలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ కాబోతున్న క్రమంలో ప్రతిపక్షం దుష్ప్రచారం మొదలుపెట్టింది. గతానికి, నేటికీ సంక్షేమ - అభివృద్ధి విషయంలో చర్చకు ఏ సెంటర్లో అయినా మేము సిద్ధం కేవలం ఒక కరపత్రిక, ఒక ఛానల్ అడ్డుపెట్టుకుని దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్మరు. గతంలో ఎవడబ్బ సొమ్ము అనుకుని పట్టాదారు పాసుపుస్తకాలపై మీ ఫోటో వేయించుకున్నారు. మీ నాన్న ఆస్తులు.. మీ తాత రాజారెడ్డి ఆస్తులు.. ఎవరి ఆస్తులని ఫోటోలు వేసుకున్నారు. నేడు మా ప్రభుత్వంలో రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నము గత ప్రభుత్వంలో పోలవరం పక్కనపెట్టారు.. అమరావతిని నిండాముంచేశారు.. రాయలసీమలో గోరకల్లు లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు కేటాయించి కూటమి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకుంది అలగునూరు ప్రాజెక్టు కూడా తామే పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నానునేడు "సర్" విషయంలో ప్రజలు, ఓటర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు మరింత అప్రమత్తంగా ఉండాలి చాలామంది ఓట్లు తీసేందుకు, దొంగ ఓట్లు నమోదుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. కేవలం పరిపాలన, అభివృద్ధి కాకుండా, ఇటువంటి అంశాలపై కూడా నేతలు అప్రమత్తంగా ఉండాలి నంద్యాల జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి అన్ని విధాలుగా సహకరిస్తున్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడాలి ప్రతి కార్యకర్త, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరును వివరించాల్సిన బాధ్యత ఉంది



# జరిమానా బదులు హెల్మెట్-ప్రాణ రక్షణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసుల వినూత్న అవగాహన

**కాకినాడ జిల్లా జూన్ 08(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రోడ్డు ప్రమాదాల నివారణకు,వాహనదారుల్లో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు వినూత్న కార్యక్రమం చేపట్టారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్-1 సీఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులో హెల్మెట్ ఆవశ్యకతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి రూ.1,000 జరిమానా విధించే బదులుగా,కొత్త హెల్మెట్లు కొనిపించి వాటిని ధరింపజేసి భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది."హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే -అది మీ ప్రాణాలను కాపాడుతుంది" అనే నినాదంతో వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ,హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,మైనర్లతో వాహనాలు నడపించడం, బైక్ స్టంట్లు చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద రెడ్ సిగ్నల్ పడినప్పుడు స్టాప్ లైన్ వెనుక వాహనాలను ఆపాలని,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా ఈ-చలానాలు జారీ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 సీఐ ఎన్ రమేష్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తూ జరిమానా కంటే ప్రాణ భద్రతకే ప్రాధాన్యత ఇచ్చిన పోలీసుల చర్యను ప్రజలు అభినందించారు.




# పీజీఆర్ఎస్‌లో 43 అర్జీలు

**బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలి: ఎస్పీ ఉమామహేశ్వర్**

**బాపట్ల జూన్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా ఫిర్యాదులపై వెంటనే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన 43 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎస్పీ, చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. అనంతరం సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడి అర్జీలపై తక్షణ విచారణ చేపట్టి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సీఐ వి. కృష్ణకు ఆటో యూనియన్ జేఏసీ నాయకుల శుభాకాంక్షలు

**ఆటో డ్రైవర్ల సమస్యలను సీఐ దృష్టికి తీసుకెళ్లిన నాయకులు**




**ఎటపాక, జూన్ 08 (ప్రజాజ్యోతి):** ఎటపాక పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ వి. కృష్ణను సోమవారం ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండలంలోని ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, రవాణా వ్యవస్థకు సంబంధించిన పలు అంశాలను సీఐ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రయాణికుల భద్రత, ప్రజలకు మెరుగైన సేవలందించే విషయంలో పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేస్తామని నాయకులు తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలపై సీఐ వి. కృష్ణ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మర్మం శంకర్, ఏసుపాక వెంకట్, ముత్యాలరావుతో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టిన వీఆర్వోలు

**పని ఒత్తిడితో వీఆర్వో మృతిపై దిగ్భ్రాంతి**




**హొళగుంద, జూన్ 08, ప్రజా జ్యోతి న్యూస్ -** విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (విఆర్వో)గా విధులు నిర్వహిస్తున్న ఎండి హుస్సేన్, విపరీతమైన పని ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకొని మరణించడం పట్ల రెవెన్యూ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను వ్యక్తం చేశారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వీఆర్వోలపై రోజురోజుకూ పెరుగుతున్న పని ఒత్తిడే ఇటువంటి ఘోరాలకి దారితీస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లపై ఉన్న అదనపు పని భారాన్ని తగ్గించాలని, ఉద్యోగుల మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వోలు, రెవెన్యూ సంఘం నాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని మృతుడి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

# రామాపురం సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణరెడ్డి ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం జూన్ 08 ప్రజా జ్యోతి** రామాపురం కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణరెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు మోకాలి కి గాయమై శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. సోమవారం రామాపురంలో సూర్యనారాయణ రెడ్డి ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులనడిగితెలుసుకున్నారు. త్వరితగతినఆరోగ్యవంతుడవ్వాలనిఆయన ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ నాగభూషన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, నాయకులు పవన్ కుమార్ రెడ్డి, ద్వారక నాథ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,పాల్ రెడ్డి, ఆదిరెడ్డి తదితర వైఎస్ఆర్ సిపి నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వో ను కలిసిన ఉరుకుంద టిడిపి నాయకులు

**కౌతాళం జూన్ 8 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దారుగా పనిచేస్తున్న రజినీకాంత్ రెడ్డి ,ప్రమోషన్ మీద తిరిగి కౌతాళంకు తహసిల్దార్ గా రావడంతో అభినందిస్తూ, శాలువా, పూలమాలతో సన్మానం చేయడం అయినది. ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయాలని తాసిల్దార్ కి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉరుకుంద టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడు

**అపన్న హస్తం కోసం ఎదురుచూపు**

**ఆదుకోవాలని తల్లి కన్నీటి వేడుకోలు**

**హోళగుంద, జూన్ 08, ప్రజా జ్యోతి న్యూస్:** మండల కేంద్రం హొళగుందలోని బీసీ కాలనీ బుడగజంగాలు వీధికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గుండె, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో మహేష్ అనే యువకుడు ప్రస్తుతం మంచానపడి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. ఇప్పటికే అనారోగ్యంతో పెద్ద కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లికి, ఇప్పుడు రెండో కొడుకు పరిస్థితి కూడా మరింత దారుణంగా ఉండి ఆ యువకుడు మంచాన పడటంతో ఏమి చేయాలో తోచక కన్నీరు మున్నీరు అవుతూ ఆ తల్లి దిక్కు తోచని పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఇటీవలే స్థానిక యువత, ప్రజలు ఆ కుటుంబాన్ని పరామర్శించి పరిస్థితిని తెలుసుకున్నారు. మహేష్ ఆరోగ్య పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని వారు తెలిపారు. గుండె, ఊపిరితిత్తుల్లో పాత ఇన్‌ఫెక్షన్ మచ్చలు, గాలి నాళాలు వెడల్పు కావడం, ఊపిరితిత్తుల్లో, పొట్టలో కొద్దిగా నీరు చేరడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. గుండె పనితీరు తగ్గడం వల్ల లివర్‌పై కూడా ఒత్తిడి పడి ప్రస్తుతానికి వైద్యులు మందుల ద్వారా చికిత్సను సూచించారు. అయితే నిరుపేద కుటుంబం కావడంతో తదుపరి నిరంతర వైద్యానికి, మందులకు ఆ తల్లి దగ్గర తగిన ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో ప్రస్తుతం స్థానిక యువత రారవి సిద్ధూ తమ వంతు ప్రయత్నంగా కొందరు దాతలను సంప్రదించగా వారు సానుకూలంగా స్పందించారు. అయితే మహేష్ ప్రాణాలు దక్కాలంటే మరింత పెద్ద ఎత్తున సహాయం అవసరమవుతోందని మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతో కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు రావాలని మండల యువత, ప్రజలు కోరుతున్నారు. ఆర్థిక సహాయమే కాకుండా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ప్రభుత్వ పరంగా, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచిత వైద్యం అందేలా చూడాలని వేడుకుంటున్నారు. ఒక తల్లికి కడుపుకోత మిగలకుండా 21 ఏళ్ల యువకుడి ప్రాణాలు కాపాడేందుకు దాతలు, అధికారులు స్పందించాలని అపన్న హస్తం కోసం తల్లితో పాటు స్థానిక యువత ఎదురుచూస్తుంది.



# మహానందీశ్వర స్వామివారిని దర్శించుకున్న కోట్ల సుజాతమ్మ



**నంద్యాల : జూన్ 8,(ఆంధ్రపత్రిక)** నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన మహానంది దేవస్థానంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనాలు చేశారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలతో పాటు డోన్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మహానందీశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, శాంతి, సుభిక్షం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు.

# బేతంచెర్లలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'పై ప్రత్యేక అవగాహన సదస్సు

**బేతంచెర్ల, జూన్ 8(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం బేతంచెర్లలో ముమ్మరంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి సూచనల మేరకు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నాలుగు వారాల ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడో వారంలో వ్యర్థాల వర్గీకరణ, మార్కెట్లు మరియు వాణిజ్య ప్రాంతాల పరిశుభ్రతపై స్థానిక అంగళ్ల బజార్ కాలనీలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. హరి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా తప్పనిసరిగా వేరు చేయాలని సూచించారు. తడి చెత్తను నగర పంచాయతీ వాహనాలకు ఇవ్వకుండా, ఇంటి వద్దే శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన తెలి పారు. అలాగే పర్యావరణానికి హాని కలిగిస్తున్న సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని పిలుపునిచ్చారు. ఇకపై నిబంధనల ప్రకారం వేరు చేసిన పొడి చెత్తను మాత్రమే మున్సిపల్ వాహనాలు సేకరిస్తాయని స్పష్టం చేశారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్లు, ఫంక్షన్ హాళ్లు, కళ్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, అపార్ట్‌మెంట్ల నిర్వాహకులు తడి చెత్తను కంపోస్టింగ్ ద్వారా ప్రాసెస్ చేసి, ప్లాస్టిక్ రహిత పొడి వ్యర్థాలను మాత్రమే మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' లక్ష్య సాధనలో భాగంగా బేతంచెర్లను పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి చెత్త వర్గీకరణకు సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు, వ్యాపారవేత్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీశైలం కు వెళ్లిన నాయన పల్లె భజన బృందం



**కొలిమిగుండ్ల :జూన్=8,ప్రజాజ్యోతి** కొలిమిగుండ్ల మండలం నాయన పల్లె గ్రామానికి చెందిన భజన బృందం శ్రీశైలం లో భజన కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలి వెళ్లి గ్రామానికి చెందిన శ్రీ గుండు మల్లేశ్వర భజన బృందం సభ్యులు.కదిరి శివరాం రెడ్డి ఎర్రబోతులు నాగేశ్వరరెడ్డి కదిరి రామకృష్ణారెడ్డి యరబోతుల వెంకటేశ్వర రెడ్డి. కదిరి రామ్ లక్ష్మణ్ రెడ్డి. జెన్నే పెద్దయ్య. గంగాధర్ .చిన్నయ్య. సుధాకర్ రెడ్డి. చరణ్ .దస్తగిరి. రాము. మరియు కొంతమంది శ్రీశైలం కు వెళ్లారు. శ్రీశైలం దేవస్థానం వారు నాయన పల్లె గ్రామానికి చెందిన శ్రీ గుండు మల్లేశ్వర భజన బృందం వారికి భజన కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీశైలం కు రావాల్సిందిగా ఆహ్వానించడంతో బృందం సభ్యులు శ్రీశైలంకు బయలుదేరి వెళ్లారు. శ్రీశైలం దేవస్థానం వారు తమకు పిలుపు చేయడం పట్ల భజన బృందం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# భూకబ్జా ఆరోపణలను ఖండించిన నాగిరెడ్డి సుబ్బారెడ్డి

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 8 (ప్రజా జ్యోతి)** బద్వేల్ మండలం బయనపల్లె గ్రామానికి చెందిన నాగిరెడ్డి సుబ్బారెడ్డి తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను ఎక్కడా భూకబ్జాకు పాల్పడలేదని, భూకబ్జాదారిగా చిత్రీకరించడం బాధాకరమని అన్నారు. నిన్న సాక్షి టీవీలో తనపై ప్రసారమైన వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. తనపై ఫిర్యాదు చేసిన వారి వద్ద ఉన్న పట్టా పత్రాలు, డీకేటీ ఫారాలు, అగ్రిమెంట్ కాపీలు మరియు ఇతర భూ సంబంధిత పత్రాలన్నింటినీ బహిరంగంగా పరిశీలనకు తీసుకురావాలని సవాల్ విసిరారు. గతంలో ఆ భూములు ఎన్జీవో కి ఇచ్చిన పట్టాలు అని వారి నుండి మీరు కొనుగోలు చేయలేదని మీరు చూపిస్తున్న రిజిస్టర్ స్టాంపు పేపర్లపై అగ్రిమెంట్లు రాసుకున్న స్టాంపులు కూడా నకిలీ స్టాంపులు అని అన్నారు. ఆ స్టాంపు పేపర్లు తమ కార్యాలయం ద్వారా జారీ కాలేదని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం సమాచార హక్కు చట్టం కింద ఇచ్చిన సమాధానంలో స్పష్టం చేసిందని తెలిపారు. అదేవిధంగా, సంబంధిత భూమిపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని గౌరవ హైకోర్టు ఆదేశాలు జారీ చేసి, వాటిని అమలు చేయాలని బద్వేల్ పురపాలక సంఘం కమిషనర్‌కు సూచించిందని పేర్కొన్నారు. గతంలో ఆ భూమిని తనకు విక్రయించిన వ్యక్తి పొందిన ఇంజక్షన్ ఆర్డర్లను కూడా పట్టించుకోకుండా, అక్రమంగా దొంగ పట్టాలు సృష్టించి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. తన వద్ద ఉన్న అన్ని భూ పత్రాలు చట్టబద్ధమైనవేనని, ఎక్కడికైనా వచ్చి ఏ అధికారి ఎదుటైనా వాటిని పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అలాగే ప్రత్యర్థుల వద్ద ఉన్న డీకేటీ ఫారాలు, అగ్రిమెంట్ స్టాంపు పేపర్లు కూడా నకిలీవేనని తాను గట్టిగా చెబుతున్నానన్నారు. అవసరమైతే ఇరు వర్గాల పత్రాలను నిపుణుల పరిశీలనకు పంపించి వాటి ప్రామాణికతను నిర్ధారించాలని కోరారు. దొంగ పట్టాలు లేదా నకిలీ పత్రాలు ఎవరి వద్ద ఉన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులకు విజ్ఞప్తి చేశారు. మీడియాలో తనపై వచ్చిన కథనాల నేపథ్యంలో స్పందిస్తూ, ఎక్కడికైనా వెళ్లి నిజానిజాలు తేల్చుకునేందుకు సిద్ధంగా ఉన్నానని, అసలు రికార్డులు ఎవరివద్ద సక్రమంగా ఉన్నాయో అధికారులు తేలుస్తారని చెప్పారు. ఈ వ్యవహారంపై బహిరంగంగా రికార్డుల పరిశీలన జరగాలని తాను కోరుతున్నట్లు తెలిపారు.



# రాజ్యసభ అభ్యర్థిగా సానా సతీష్ బాబు నామినేషన్ దాఖలు



**కాకినాడ జిల్లా జూన్ 08(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తెలుగుదేశం పార్టీ తరఫున రాజ్యసభ ఎంపీ అభ్యర్థిగా సానా సతీష్ బాబు సోమవారం అమరావతి అసెంబ్లీ భవనంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వనితా రాణికి ఆయన నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ నామినేషన్ ప్రక్రియలో కూటమి పార్టీల నేతలు పాల్గొని ప్రతిపాదకులుగా సంతకాలు చేశారు.రాజ్యసభ అభ్యర్థిగా సానా సతీష్ రెండు సెట్ల నామినేషన్లను సమర్పించడం విశేషం.ప్రతిపాదకులుగా చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు,ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, పంతం వెంకటేశ్వరరావు నానాజీ,తంగిరాల సౌమ్య సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎం అఖిల్ కుమార్, పి విజయ కుమారితో పాటు ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ,వరుపుల సత్యప్రభ వనమాడి కొండబాబు,బండారు సత్యానందరావు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

**రేపటి ధర్నాను జయప్రదం చేయండి : రైతు సంఘం నాయకులు ఆవుల మురళి పిలుపు**

**కూనవరం: జూన్ 8 ప్రజా జ్యోతి** దేశవ్యాప్తంగా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని, ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రేపు నిర్వహించనున్న ధర్నా, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం నాయకులు ఆవుల మురళి పిలుపునిచ్చారు. మండలంలోని గొమ్ము అయ్యవారిగూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలపై పడుతోందని అన్నారు. వ్యవసాయ రంగం ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతుండగా డీజిల్ ధరల పెరుగుదల రైతులకు మరింత భారంగా మారిందన్నారు. ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, మోటార్లు, పంటల రవాణా వాహనాలు అన్నీ డీజిల్‌పైనే ఆధారపడుతున్నందున ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. దీంతో రైతులు పెట్టుబడులు పెంచి పంటలు సాగు చేసినప్పటికీ సరైన గిట్టుబాటు ధరలు లేక నష్టాలను చవిచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పెట్రోల్ ధరల పెరుగుదల మధ్యతరగతి కుటుంబాల జీవన వ్యయాన్ని పెంచుతోందన్నారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, కూలీలు రోజువారీ ప్రయాణాల కోసం అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోందని చెప్పారు. ఇంధన ధరలు పెరగడంతో రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయని, దీనివల్ల సామాన్య ప్రజల జీవనం మరింత కష్టతరంగా మారుతోందని తెలిపారు. ప్రజలపై పడుతున్న ఈ భారాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని, పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నులను తగ్గించి ధరలను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ ధర్నా కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడితేనే ప్రభుత్వాలు స్పందిస్తాయని, అందరూ సంఘీభావంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రేపు నిర్వహించే ధర్నా కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి గ్రామం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు, ప్రజా సంఘాల నాయకులు మేకల నాగేశ్వరావు, కర్నాటి శ్రీనివాసరావు, అరవ శ్రీనివాసరావు, నారాయణరావు, రవీంద్ర, వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు..




# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె :జూన్=08 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె పట్టణానికి చెందిన కూంగాయల హాజీ లేట్ హస్కుమియ్య గారి మనువడు ఖాదర్ భాష గారి కుమారుడు వలి మా కార్యక్రమానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వ దించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖైర్,అబ్దుల్ ఫైజ్,హాసన్,ఖానిక్, రహిమాన్,తదితరులు పాల్గోన్నారు



# టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలి

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ డిమాండ్.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 8 (ప్రజాజ్యోతి)** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని చట్ట సవరణ చేపట్టడమే సమస్యకు ఏకైక పరిష్కారమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పోరుమామిళ్ల పట్టణం లోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోధనలో అపార అనుభవం ఉన్న ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలని, లేకపోతే పదోన్నతులు లభించకపోవడంతో పాటు, 2028 ఆగస్టు తర్వాత స్వచ్ఛంద పదవీ విరమణ చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం దురదృష్టకరమన్నారు. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్సీటిఈ) 2011 నుండి ఉపాధ్యాయ నియమాకాలకు టెట్ ను అర్హత పరీక్షగా ప్రవేశపెట్టిందని, ఆ మేరకు 2012 డీఎస్సీ నుండి ఎంపికైన ఉపాధ్యాయులందరూ టెట్ లో సైతం ఉత్తీర్ణత సాధించి, ఉపాధ్యాయులుగా నియమకాలు పొందారన్నారు. అయితే 2012కు ముందు ఉద్యోగ నియమకాలు పొందిన ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీంకోర్టు తీర్పు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయులను ఆందోళనలోకి నెట్టివేయడమే కాకుండా, ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతను ప్రశ్నార్థకంగా మార్చి వేసిందన్నారు. 30 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత పొందాలనడం వల్ల ఉపాధ్యాయులు మానసిక వేదనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విద్య హక్కు చట్టం 23 (1) లో సవరణ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఒక ప్రక్క పాఠశాలల్లో విద్యాబోధన చేస్తూ, మరో పక్క ఉపాధ్యాయులు పరీక్షలు రాయటానికి సన్నద్ధం కావడం సాధ్యమయ్యే పనేనా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయులలో నెలకొని ఉన్న ఆందోళనను తొలగించడానికి పార్లమెంట్ లో విద్యాహక్కు చట్టానికి చట్ట సవరణ చేసేందుకు ప్రయత్నిస్తూనే, మరో ప్రక్క చట్ట సవరణ జరిగే వరకు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఏడాదికి రెండు మార్లు ప్రత్యేకంగా టెట్ పరీక్షలు నిర్వహించాలని, ఈ పరీక్షలలో ఉపాధ్యాయులందరికీ సమానంగా ఉత్తీర్ణతకు 35 మార్కులను అర్హతగా నిర్ణయించాలని కోరారు. అలాగే సిలబస్ లో మార్పులు చేసి ఉపాధ్యాయిని సబ్జెక్టు ఆధారంగా అదే సబ్జెక్టులోని ప్రశ్నలను రూపొందించి పరీక్షలు నిర్వహించాలని ఆయన కోరారు. విద్య హక్కు చట్టం 23 (1)లో సవరణ చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జూన్ 10 నుండి 12 వరకు పాఠశాల విద్యాశాఖాధికారులకు ప్రాతినిధ్యాలు చేపట్టడం, జూన్ 13 నుండి 16 వరకు శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మంత్రులకు ప్రాతినిధ్యాలు చేయడం, జూన్ 30వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరసన చేపట్టడం, జూలై 2వ తేదీ జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్ష, జూలై 15వ తేదీ రాష్ట్ర కేంద్రంలో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆయన విమర్శించారు. 12వ పిఆర్సీ అమలు, పెండింగ్ డిఏ ల విడుదల, ఆర్థిక బకాయిల చెల్లింపు, సిపిఎస్ రద్దు పాత పెన్షన్ అమలు లాంటి తదితర సమస్యల పరిష్కారించాలని ఆయన కోరారు. జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, నోట్ పుస్తకాలను, సమరూప దుస్తులను సకాలంలో అందజేయాలన్నారు. తక్షణమే పదోన్నతులు చేపట్టి ఉన్నత పాఠశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కుర్రా చెన్నయ్య, కె.సుధాకర్, జిల్లా మాజీ కార్యదర్శి కె.జోజయ్య, కాశి నాయన మండల అధ్యక్షులు బి.భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం





**రెండేళ్లు లో జరిగిన అరాచకాలపై ఫోటోలు ప్రదర్శించిన: నైరుతి రెడ్డి**

**గుంతకల్లు జూన్ 8 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి అన్నారు. వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గుంతకల్లు పట్టణంలోని వైవిఆర్ క్యాంపు కార్యాల యంలో వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన వెన్నుపోటు కు రెండేళ్లు పాలనలో జరిగిన హత్యలు, అత్యాచారాలు, మహిళాపైన జరిగిన అత్యాచారాలు దౌర్జన్యాలకు నిరసన తెలుపుతూ ఫోటో ప్రదర్శన నిర్వహించి, అనంతరం నల్ల బెలూన్లను గాలిలో ఎగురు వేసి కూటమి ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం, రైతులకు మద్దతు, సంక్షేమ పథకాల కొనసాగింపు తదితర అంశా లపై ఇచ్చిన హామీలను కూట మి ప్రభుత్వం అమలు చేయ లేదని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ధరల పెరుగుదల, ఉపాధి అవకాశా ల కొరత, రైతుల ఇబ్బందులు మరింత పెరిగాయని ఆరోపిం చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల కు తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ మని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధా నాలను ప్రభుత్వం కొనసాగిస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజక వర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,వార్డ్ ఇంచార్జ్లు, మాజీ సర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్త లు, అభిమానులు తదితరు లు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు





**- పంట సాగులో సమతుల పోషక యాజమాన్యాన్ని పాటించాలి**

**- ఏ.డి. ఏ శ్రీనివాస రావు**

**- సింగూరు గ్రామంలో ఖేతి బచావో అభియాన్ కార్యక్రమం**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం సింగూరు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు ఖేతి బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేల సంరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు వాడటం వల్ల కలిగే అనర్థాలను ,సేంద్రీయ ఎరువుల వాడకం ఆవశ్యకత , సమతుల్య పోషక యాజమాన్యం వంటి అంశాలను రైతులతో చర్చించి అవగాహన కల్పించారు. వీటితోపాటు వరి పంటలో రకాల ఎంపిక ,యాజమాన్యం వంటి అంశాలను ,వర్షపు నీటిని ఒడిసిపట్టి నెలల్లో కార్బన్ శాతాన్ని పెంచడానికి కావలసిన చర్యల్లో భాగంగా నీటి గుంతలు.ఏర్పాటు , పచ్చి రొట్ట ,ఎరువుల పెంపకం ,నవధాన్యాల సాగు వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా రణస్థలం ఏ .డి. ఏ శ్రీనివాస రావు మాట్లాడుతూ రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి కూడా నష్టం కలుగుతుందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచాలని ,సమతుల్య పోషక యాజమాన్యాన్ని పాటించడం ద్వారా పంటల దిగుబడులు మెరుగుపడటం తో పాటు నేల ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైరా వ్యవసాయ కళాశాల డీన్ జోగినాయుడు,ప్రోగ్రాం కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి , నైరా వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ జగన్నాథం , రణస్థలం ఏ.డి. ఏ శ్రీనివాస రావు ,శాస్త్రవేత్త కిరణ్ , మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం శ్రీనివాస బాబు , డి.ఆర్.కు వ్యవసాయాధికారి ఎం రేణుకా సాయి , నైరా కళాశాల విద్యార్థులు ,గణపతి రావు ,జగన్మోహన్ రావు ,గ్రామ పెద్దలు , రైతులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై శిక్షణా- కె రాఘువేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు జూన్ 08(ప్రజాజ్యోతి):** కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై శిక్షణా కార్యక్రమం నేడు విజయవంతంగా ముగిసిందిని డాక్టర్ కే రవీంద్ర చౌదరి తెలిపార.ఈ కార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు చెందిన వివిధ మండలాల నుంచి 30 మంది రైతులు, యువత మరియు మహిళలు పాల్గొన్నారు. శిక్షణలో తేనెటీగల శాస్త్రీయ పెంపక విధానాలు, పరాగసంపర్కం ద్వారా పంటల దిగుబడుల పెంపు, ముఖ్యంగా నూనెగింజల పంటలు మరియు ఇతర పంటలలో ఉత్పాదకత పెరుగుదలపై అవగాహన కల్పించారు. అలాగే తేనెటీగల విలువ ఆధారిత ఉత్పత్తులైన తేనె, ప్రోపోలిస్, రాయల్ జెల్లీ, తేనెటీగల విషం (బీ వినోమ్) మరియు బీస్‌వాక్స్ ఉత్పత్తి, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, బీ బోర్డు మాస్టర్ ట్రైనర్ రమేష్ మరియు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొని శిక్షణ అందించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన ట్రైనీలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.బి. నిరంజన్ రెడ్డి, డాక్టర్ సుధీశ్ చంద్ర మరియు శ్రీమతి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 08 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు లో ఉన్నటువంటి స్వేచ్ఛ యోగ అండ్ కరాటే అకాడమీ నందు సోమవారం జరిగినటువంటి కరాటే బెల్ట్ గ్రేడింగ్ లో మాస్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొని వివిధ రకాల బెల్టులు సాధించారని మాస్టర్ యన్.దయాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ మండల వెటర్నటి డాక్టర్ యం.లక్ష్మీ నరసయ్య పాల్గొని విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు అందించారు.ఈ సందర్బంగా డాక్టర్ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులందరూ పిల్లలకు కరాటే నేర్పించాలని ,కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు మానసికంగా, శారీరకంగా చాలా దృఢంగా ఉంటారని అది వారి చదువుకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని, చాలా క్రమశిక్షణగా ఉంటారని తెలిపారు. అలాగే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో ఈ కరాటే అత్యంత అవసరమన్నారు. దీనిని తల్లిదండ్రులు ప్రోత్సహించి ప్రతి పిల్లలకి నేర్పించాలని తెలిపారు.

# వసతి గృహాల్లో దోమల నివారణ చర్యలు వేగవంతం



**బేతంచెర్ల: జూన్ 8,(ప్రజా జ్యోతి)**బేతంచెర్ల మండల పరిధిలోని వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు సూచించారు. ఈ మేరకు వసతి గృహాల్లో ఆల్ఫా సైఫర్‌మెత్రిన్ మందును పిచికారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన కేజీబీవీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రం--1లోని ప్రయోగశాలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అస్లీమా, మలేరియా నియంత్రణ అధికారి వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు రామాంజనేయులు, విజయ్ కుమార్, సుభాష్ బాబు, ప్రభాకర్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కు సన్మానం చేసిన

**టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు**



**కౌతాళం జూన్ 8 ప్రజా జ్యోతి** కౌతాళంకు రెగ్యులర్ తహసిల్దార్ గా ప్రమోషన్ పొంది కౌతాళంకు నూతన తహసిల్దార్ గా వచ్చిన రంజినికాంత్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ యస్సిసెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు తదితరులు

# పి జి ఆర్ ఎస్ అర్జీలను గడువులోగా నాణ్యత తో పరిష్కరించాలి





**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**మదనపల్లి జూన్ 08 ప్రజా జ్యోతి** పి జి ఆర్ ఎస్ అర్జీలనుగడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు ఆదేశించారు.మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా, నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి అర్జీలు వెళ్లకుండా నిర్దేశిత గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.లిప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులులిమదనపల్లి మండలం, బసిని కొండకు చెందిన మాదిపాటి ఉత్తన్న గ్రామం పరిధిలోని సర్వే నంబర్లు 882/1నందు 0.06 సెంట్లు,880/1 నందు 0.19 సెంట్లు,881/2నందు 0.09 సెంట్లు,897/1నందు 0.01 సెంట్ల భూమిని తేదీ. 26.07.2013నాడు పుంగనూరు కు చెందిన వెంకటరమణ వారి నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, భూమి నా ఆధీనంలోని ఉన్నదని పై సర్వే నెంబర్లు భూమి ఆన్లైన్లో తన పేరుపై నమోదు చేయాలని పలుమార్లు వీఆర్వో తాసిల్దారులకు విన్నవించుకోవడం జరిగిందని ఈ విషయమై తమరు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. బీ కొత్తకోట మండలం, బిరంగి గ్రామపంచాయతీ పరిధిలోని మొరవపల్లి కు చెందిన పి నరసింహులు తనకు 2018 సంవత్సరంలో గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇల్లు శాంక్షన్ అయిందని దానిని పూర్తి చేయడం కూడా జరిగిందని ప్రభుత్వం నుండి ఒక బిల్లు మాత్రమే మంజూరు చేశారని మిగతా బిల్లులు మాకు జమ కాలేదని చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నామని తమరు ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. మదనపల్లి టౌన్ లోని సైదాపేటకు చెందిన పఠాన్ మహమ్మద్ రైహాన్ తన ఆధార్ కార్డు నందు పఠాన్ బదులుగా పట్టణ అని వచ్చిందని తండ్రిగారి పేరు నందు కూడా అలాగే వచ్చిందని ఎన్ని ఆధార్ సెంటర్లు తిరిగిన సర్ నేమ్ మార్చడానికి వీలు కాలేదని ఈ విషయమే తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 326 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు చట్టపరిదిలో త్వరితగతిన న్యాయం చేయండి





**జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి**

**మదనపల్లి జూన్ 08 ప్రజా జ్యోతి** ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను విన్న ఎస్పీ సంబంధిత అంశాలపై విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా కుటుంబ వివాదాలు, సైబర్ మోసాలు, భూ–ఆస్తి తగాదాలు, నకిలీ పత్రాల వ్యవహారాలు, అధిక వడ్డీ వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు, ప్రేమ పేరుతో మోసాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ఎస్పీ , ప్రతి ఫిర్యాదును చట్టపరిధిలో నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు తక్షణ న్యాయం అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చోటుచేసుకోరాదని ఆదేశించారు.ప్రజలు తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, డీఎస్పీ కార్యాలయాల్లో కూడా నమోదు చేయవచ్చని, అక్కడ స్వీకరించిన ఫిర్యాదులను సైతం పీజీఆర్ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి తగిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకున్న అనంతరం పూర్తి వివరాలతో కూడిన నివేదికలను వెంటనే జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, బాధితులు నిర్భయంగా ముందుకు వచ్చి తమ ఫిర్యాదులను తెలియజేయాలని ఎస్పీ సూచించారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



**తాళ్లపూడి, జూన్ 8,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి గ్రామానికి చెందిన పోతుల బాపిరాజు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. పేదరికంలో ఉన్న ఆ కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న వెంటనే యువ ప్రెస్ టీం సభ్యులు, స్నేహితులతో కలిసి బాపిరాజు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన “జర్నలిజం” అని యువ ప్రెస్ టీం పేర్కొంది. పోతుల బాపిరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోతుల బాపిరాజును మరి కొంతమంది దాతలు మానవత్వంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తాళ్లపూడి యువ ప్రెస్ టీం కోరింది. తన పిలుపు మేరకు స్పందించి బాపిరాజు కుటుంబానికి సహాయాన్ని అందించిన మీడియా, మరియు రాజకీయ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అక్షరం కోటేశ్వరరావు అన్నారు. సహాయం చేసిన వారి వివరాలు తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) 2000 పుప్పాల వెంకటరావు 2000, కొటారు షమ్మీ 2000, పినిశెట్టి పవన్1000, అక్కా బత్తుల కరుణాకర్1000, మారం కృష్ణ ప్రసాద్ (కెపి) 500, నూతంగి రామకృష్ణ 500, కడలి కిరణ్ 500, సొలస ఉమ1000, షేక్ షరీఫ్1000, ముసునూరి చందు1000, బిజెపి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ 1000, అక్షరం కోటేశ్వరరావు1500, మొత్తం 15000/ వేల రూపాయలు సహాయం అందించారు

## ప్రధాన రహదారి ప్రక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను



**తొలగించాలని మండల విద్యుత్ శాఖ అధికారికి వినతి పత్రం**

**అందజేసిన మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి.**

**అనంతగిరి మండలం. జూన్ 8. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. బొర్రాజంక్షన్ మొదలుకొని అనంతగిరి గ్రామం వరకు ప్రధాన రహదారి ప్రక్కన వేసిన ప్రమాదకర విద్యుత్ స్తంభాలు తక్షణమే తొలగించాలని కోరుతూ అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడుమురళి సోమవారం నాడు విద్యుత్ శాఖ అధికారికి నేరుగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధాన రహదారికి అనుకొని రైల్వే కి సంబంధించిన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదం పొంచి ఉందని వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడమే కాకుండా వాహనాలు ఎదురెదురుగా వచ్చేటప్పుడు వాహనం పక్కకు వెళ్లేందుకు కూడా స్థలం లేదని వినతి పత్రంలో పేర్కొంటూ తెలియజేశారు. అధికారి స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాస్ అధ్యక్షుడుకు హామీ ఇచ్చారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

------ టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసే కృష్ణమ్మ



**హోళగుంద, జూన్ 08, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధికి, అక్కడ భక్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ హామీ ఇచ్చారు.ఆదోనిలోని టీడీపీ జిల్లా అధ్యక్షురాలి కార్యాలయంలో ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ పాలక మండలి సభ్యులు జి. సుధాకర్, చిన్న రంగస్వామిలు శనివారం ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేయాల్సిందిగా ఆమెను ఆహ్వానించారు.ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను జిల్లా అధ్యక్షురాలి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రధాన ఇబ్బందిగా మారిన నీటి సమస్యను, అధ్వాన్నంగా ఉన్న రోడ్డు సమస్యను త్వరితగతిన పరిష్కరించి, ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.పాలక మండలి సభ్యుల విజ్ఞప్తిపై జిల్లా అధ్యక్షురాలు గుడిసే కృష్ణమ్మ సానుకూలంగా స్పందిస్తూ...ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ సమస్యలను తక్షణమే ప్రభుత్వం దృష్టికి, అలాగే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆలయ పాలకమండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైకాపా గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సిబి. మంజునాథ్ రెడ్డి



**గుంతకల్లు జూన్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు వ్యాపారావేత సీఎం కలర్ పెయింట్స్ షాప్ దాదా హయత్ ఖలందర్ ఆహ్వానం మేరకు సోమవారం బళ్లారి పట్టణం బెంగుళూరు రోడ్డు లో ఉన్న స్టార్ రాయల్ ఫంక్షన్ హాల్లో జరిగిన వారి కుమార్తె వలిమా (రిషీప్షన్ )కు వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సిబి.మంజునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధువు,వరులను ఆశీర్వదిం చి శుభాకాంక్షలు తెలిపినారు. వైస్సార్సీపీ మైనారిటీ సీనియర్ నాయకులు నూర్ నిజామి, మాజీ కౌన్సిలర్ ఫ్లైన్ మాబు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు మంగే నరేష్, యూత్ వింగ్ అధ్యక్షులు అబ్దుల్ బాసీత్, మస్తాన్, జూనెద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి 123 ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడిన జిల్లా ఎస్పీ.

చట్ట పరిదిలో న్యాయం చేస్తామని భరోసా



**నంద్యాల:జూన్=08 ప్రజాజ్యోతి** జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్ నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 08-06-2026) నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్ ఫిర్యాదిదారుల నుంచి 123లి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కానిస్టేబుల్ చేతివాటం జైళ్ల శాఖ ఎచ్ పి సి ఏల్ పెట్రోల్ బంకులో 2022 నుండి 2025 వరకు 74 లక్షలు మాయం చేసిన కానిస్టేబుల్





**బనగానపల్లె :జూన్=08 ప్రజాజ్యోతి** బనగానపల్లె లో కానిస్టేబుల్ రామచంద్రరెడ్డి పని చేసే వారికి కస్టమర్లు ఫోన్ పే కొట్టినది బాయ్స్ నుండి కానిస్టేబుల్ తన ఫోన్ పే కు కొట్టించుకొనే వాడు. మాయం చేసిన సొమ్మును తన సొంత అవసరాలకు వాడుకున్న కానిస్టేబుల్ రామంచంద్ర రెడ్డి కానిస్టేబుల్ పై ఫిర్యాదు చేసిన జైల్ సూపరింటెండెంట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# నూతన కౌతాళం మండల తహసీల్దార్ గా బాధ్యతలు చెప్పట్టిన రజనీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య





**కౌతాళం జూన్ 8 ప్రజా జ్యోతి** సోమవారం రోజున మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం నూతనంగా తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రజనీకాంత్ రెడ్డిని తహసీల్దార్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజాసేవయే పరామవాదిగా భావించి ప్రజల సమస్యలను త్వరగతినా పరిష్కారం చూపుతూ,భూమిపుత్రులకు భరోసా శాశ్వత పరిష్కారం మార్గం మీరు చూపుతారని,న్యాయం, పరదర్శకతకు మారుపేరు తహసీల్దార్ అని ప్రజలు బలంగా నమ్మే మీరు మాకు రావడం శుభసూచికంగా భావిస్తున్నాం అని తెలియజేయ్యడం జరిగినది.అదే విధంగా ఇంచార్జీ వర్యులు ఎన్. రాఘువేంద్ర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేశ్వరావు, సౌద్రిబసవరాజ్,కురువ నగేష్,లక్కే గోవిందు, ముకన్న, గిరి, హనుమంతు,గంగన్న, లింగేష్ మొదలుగు తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయ్యడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలు.. చికిత్స పొందుతూ మృతి**
**పల్లూరు - గొమ్ముగూడెం మలుపు వద్ద విషాదం**
**కూనవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**



**కూనవరం, జూన్ 08 (ప్రజాజ్యోతి):** అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఓ యువకుడి ప్రాణాన్ని బలితీసుకుంది. కూనవరం మండలం పల్లూరు - గొమ్ముగూడెం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెకానిక్ యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, వి.ఆర్.పురం మండలం వడ్డీగూడెం గ్రామానికి చెందిన అల్లుడు సాయిబాబు (21) భద్రాచలంలోని ఓ మెకానిక్ షెడ్డు వద్ద పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం తన గ్రామానికి వెళ్లేందుకు హెచ్‌ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్‌పై భద్రాచలం నుంచి బయలుదేరాడు. పల్లూరు - గొమ్ముగూడెం గ్రామాల మధ్య రోడ్డు మలుపు వద్దకు చేరుకున్న సమయంలో కూనవరం వైపు నుంచి వచ్చిన ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయిబాబు తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే కోతులగుట్ట సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం భద్రాచలంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కూనవరం ఎస్‌ఐ బి. రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. యువకుడు సాయిబాబు అకాల మరణంతో వడ్డీగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సాగునీటి ప్రాజెక్టుల క్యాలెండర్ లిస్టులో ఆర్డీఎస్ పేరు లేకపోవడం

**బాధాకరం-సిపిఐ**




**ఎమ్మిగనూరు జూన్ 08(ప్రజాజ్యోతి):** నియోజకర్గా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రాధాన్యత లిస్టులో ఆర్డీఎస్ పేరు ను చేర్చి నిధులు సాధించాలని సిపిఐ నాయకులు రంగన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుంటే ఎమ్మిగనూరు, మంత్రాలయం ఎమ్మెల్యేలు నోరు విప్పరా,ప్రభుత్వం ప్రకటించిన ఇరిగేషన్ ప్రాజెక్టుల క్యాలెండర్ జాబితాలో ఆర్డీఎస్ పేరుతక్షణమే చేర్చి నిధులు కేటాయించాలనీ సోమవారం సిపిఐ కార్యాలయంలో ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల సిపిఐ, రైతు సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వీఆర్వో కుటుంబాన్ని ఆదుకోవాలని జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల ఆందోళన




**తాళ్లపూడి, జూన్ 8,ప్రజాజ్యోతి న్యూస్** తీవ్ర పని ఒత్తిడికారణంగా ఇటీవల (ఆత్మహత్య) చేసుకుని మరణించిన కర్నూలు జిల్లాకు చెందిన వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకొని న్యాయం చేయాలని ఆ సంఘటన పై రాష్ట్ర జేఏసీ అమరావతి అధ్యక్షులు రవీంద్రరాజు పిలుపు మేరకు దశల వారి ఆందోళన కార్యక్రమం చేపట్టారు దీనిలో భాగంగా తాళ్లపూడి తాసిల్దార్ కార్యాలయం వద్ద వీర్వోలు మరియు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు.

# కసాపురం దేవస్థానానికి నాలుగు కంప్యూటర్లను అందించిన బళ్లారి వాస్తవ్యులు విజయలక్ష్మి




**గుంతకల్లు జూన్ 8 (ప్రజా జ్యోతి):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానానికి కర్ణాటక రాష్ట్ర రాష్ట్రానికి చెందిన బళ్లారి పట్టణ వాస్తవ్యులు బి. విజయలక్ష్మి సుమారు రూ. 1,30,000/- రూపాయల విలువ గల డెల్ కంపెనీకి చెందిన 4 కంప్యూటర్లను ఆలయ అధికారులకు అందజేయడం అయినది. దాతలకు ఆలయ వేద పండితులు ఆశీర్వాదము, శ్రీ స్వామి వారి శేష వస్త్రం, , ప్రసాదాలు అందజేశారు.

# చదువుల భారతి.. సీటు కోసం కన్నీటి !



**ఆదోని జూన్ 08 (ప్రజాజ్యోతి):** చదువుకోవాలనే ఆశ ఉన్నా, అడవి బాటలో వెళ్లాలంటే ప్రాణభయంగా ఉందంటూ హోళగుంద మండలం ముద్దటమాగికి చెందిన భారతి ఆదోని ఆర్డీవోకు మార్ప్స్ నాయకుల ఆధ్వర్యంలో కన్నీటి అర్జీ పెట్టుకుంది. తల్లిదండ్రులు ఛత్తీస్ ఘడక్కు వలస వెళ్లడంతో ఆమె ఒంటరిగా ఉంటోంది. రోజూ కొండల మధ్య 6 కిలోమీటర్లు నడిచి స్కూల్కు వెళ్లలేకపోతున్న అని హోళగుంద కేజీబీవీలో సీటు ఇప్పిస్తే హాస్టల్లో ఉండి చదువుకుంటానని ఆవేదన వ్యక్తం చేసింది.

# గ్రామ స్వచ్ఛ భారత్ కార్మికులకు జిఓ 680 ప్రకారం 10,000 వేతనాలు చెల్లించాలని: సిఐటియు ధర్నా




**గుంతకల్లు జూన్ 8 (ప్రజా జ్యోతి):** స్వచ్ఛభారత్ కార్మికులకు 680 జిఓ ప్రకారం 10,000 రు వేతనాలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ గ్రామ స్వచ్ఛ భారత్ కార్మికులకు జిఓ 680 ప్రకారం 10,000 వేతనాలు చెల్లించాలని, పనిముట్లు ఇవ్వాలని, యూనిఫామ్ చెప్పులు, బట్టలు, నూనె వెంటనే అందించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని. ప్రతి నెల 5వ తారీఖు లోపల వేతనాలు చెల్లించాలని. రాజకీయ వేధింపులు ఆపాల ని. కార్మికులకు ఐడెంటి కార్డులు వెంటనే ఇవ్వాలని, మట్టి ఖర్చులకు 20000 రూపాయలు ఇవ్వాలని. ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ నాగేశ్వరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు అద్భు తం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప, షబ్బీర్ బాషా, వెంకీ, నాగన్న, వీరమ్మ లక్ష్మీనారాయణ, లక్ష్మీదేవి, రాజు, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే అధికారుల ప్రధాన బాధ్యత : కలెక్టర్ వినోద్ కుమార్





**బాపట్ల జూన్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజలకు మేలు జరిగేలా అధికారులు ఆలోచించి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ కలెక్టర్ ఈసారి కూడా ప్రభుత్వ వాహనాన్ని వినియోగించకుండా ద్విచక్ర వాహనంపై కలెక్టరేట్‌కు చేరుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు సమర్పించిన 193 అర్జీలను పరిశీలించిన ఆయన, కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపగా, మరికొన్నింటిపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పర్యాటక ప్రాంతాలైన బీచ్‌లలో భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించిన ఆయన, మూడు నెలలకోసారి తప్పనిసరిగా తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. పర్యాటక శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీసు, మత్స్యశాఖల సమన్వయంతో భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, డాక్టర్ ఎస్. విజయమ్మ, డీపీఓ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వి.ఆర్ గూడెం లో ఏం.ఎస్.ఏం.ఈ పార్క్ శంకుస్థాపన

- **30 ఎకరాలలో నిర్మించనున్న ఏం.ఎస్.ఏం.ఈ పార్క్**
- **రాపాక గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం ,బహిరంగ సభ**
- **ముఖ్య అతిథులుగా పాల్గొనున్న సెర్ప్,ఎం.ఎస్. ఎం.ఈ శాఖా మంత్రి శ్రీనివాస్ రావు , కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్**
- **మండల పార్టీ కేడర్ హాజరు కావాలి**
- **కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
- **మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ రావు పిలుపు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఒక నియోజకవర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు తెలిపారు. ఈ మేరకు పొందూరు మండలం వి.ఆర్ గూడెం గ్రామంలో సర్వే నెంబర్ 137 లో 30 ఎకరాల్లో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ,ఎం.ఎస్. ఎం.ఈ శాఖా మంత్రి శ్రీనివాస్ రావు , కేంద్ర పౌర విమానాయన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొనున్నారని తెలిపారు. వీటితోపాటు రాపాక గ్రామంలో నిర్వహించే ఇంటర్నల్ సీసీ రోడ్లు , వెల్నెస్ సెంటర్లు , సచివాలయం భవనం ,నీటి సరఫరా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ,రాపాక లో జరిగే బహిరంగ సభ కార్యక్రమంలో పాల్గొనున్నారని మండల కేడర్ నాయకులతో పాటు టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కంబాపు శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. మండల కేడర్ నాయకులు , క్లస్టర్ , కో క్లస్టర్ ఇంచార్జీలు , యూనిట్ , కో యూనిట్ ఇంచార్జీలు , కన్వీనర్లు , కో కన్వీనర్లు ,కుటుంబ సాధికార సారథులు ,కార్యకర్తలు ,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పట్టణ పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి : కమిషనర్ హాసిని





**బాపట్ల జూన్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణ పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు పారిశుద్య కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహించాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో వార్డు శానిటేషన్, ఎన్విరాన్‌మెంటల్ సెక్రటరీలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి వార్డులో చెత్త సేకరణను సమయానికి నిర్వహించడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో పారిశుద్య పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది తమ విధులను బాధ్యతతో, నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.బాపట్లను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, పర్యావరణహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. కరుణ పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠం వ్యాపార సముదాయాల ముందు పరిశుభ్రం చేయాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి శివకుమార్ డిమాండ్**

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 8** మండల కేంద్రంలోని ప్రముఖపుణ్య క్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని వ్యాపారసముదాయాల ముందు శుభ్రంచేసి సిసి రోడ్డుఏర్పాటుచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం బ్రహ్మంగారిమఠంలోని దేవస్థానం ముందున్న ప్రధాన మాడ వీధుల్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పర్యటించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తో కలసి విలేకరులతో మాట్లాడుతూ మఠం అభివృద్ధి లో భాగంగా దేవస్థానం పరిధిలో అనేక సంవత్సరాలుగా ఉన్న అంగళ్లను తొలగించి వారందరికీ నూతనంగా వ్యాపార సముదాయం కోసం స్థలాన్ని ఇవ్వడం జరిగిందని వారశీదరు తమ సొంతా డబ్బులతో అంగళ్లను నిర్మించుకున్నారని ఆరాధన మహోత్సవాలు అయిన వెంటనే వారందరూ అందులో చేరారని అయితే పాత అంగళ్లను తొలగించిన ప్రాంతంలో పెద్ద ఎత్తున మట్టి, రాళ్ళతో అపరిశుభ్రంగా ఉందని దీనివల్ల భక్తులు యాత్రికులు అంగళ్ల దగ్గరికి వెళ్లాలంటే ఇబ్బందికరంగా తయారయిందని వారు తెలిపారు. దీనివల్ల వ్యాపారస్తులకు వ్యాపారాలు కూడా సరిగ్గా జరగటం లేదని కావున దేవస్థానం మఠాధిపతి,జోక్యం చేసుకొని అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని అంతా పరిశుభ్రం చేయించి రామాలయం దగ్గరనుండి 5,రోడ్ల సెంటర్ వరకు సమాంతరంగా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా వ్యాపార సముదాయాన్ని అనుకుని ఉన్న పార్కు కంపౌండ్ వాల్ వరకు. స్టీలు గేట్లు ఏర్పాటు చేయాలి తద్వా రా వాహనాలు లోపలికి రాకుం డా ఉంటాయని దేవస్థానం ప్రధాన వీధిలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డు మీద లేకుండా ఏర్పాటు చేయా లని. వ్యాపార సము దాయం ప్రారంభంలో ఖాళీగా ఉంచిన స్థానంలో ఉచిత మినరల్ ప్లాంట్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేష న్ ఏర్పాటుచేసి 24,గంలు అం దుబాటులో పోలీస్ కానిస్టేబుల్ ను నియ మించాలని వారు డిమాండ్ చేశారు. భక్తుల, యత్రికుల భద్రతా చర్యల్లో భాగంగా మఠం పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న సీసీ కెమెరాలను అందుబాటులోకి తేవాలని వారుకోరారు. ఐదు రోడ్ల సెంటర్లోవాహనాలు అడ్డదిడ్డంగా ఉంచడం వల్ల భక్తులు యాత్రికులకే కాక వ్యాపారస్తులకు కూడా ఇబ్బందిగా ఉంటుందని అక్కడ ఒక మఠం సిబ్బందిని ఏర్పాటు చేసి వాటిని నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు ఈ పర్యటన కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులుసాన గోవిందస్వామి, హరి నాయకులు రాహుల్, శ్రీనువాసులు భాస్కర్, అరవింద్ ఆంజనేయులు, శ్రీను రమణ, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.




# సాగునీటి కాలువల పనులు రైతులే చేపట్టాలి


**టిడిపి పట్టణ అధ్యక్షుడు సుబ్బారావు**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు సాగునీటి కాలువల తవ్వకం పనులు పారదర్శంగా జరగాలంటే రైతులతోనే చేయించాలని గొల్లప్రోలు టిడిపి పట్టణ అధ్యక్షుడు గుంగ్ర సుబ్బారావు కోరారు. పట్టణ పరిధిలో నిర్వహించిన పలు ఇరిగేషన్ పనుల్లో అవకతవకులు చోటు చేసుకుంటున్నాయని వెల్లువెత్తుతున్న ఆరోపణల నేపథ్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులు కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఇరిగేషన్ పనుల్లో మొదటి ప్రాధాన్యత రైతులకు ఇవ్వాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనైనా రైతులు పనులు చేపట్టకపోతే ఆయా టీసీలకు తెలియపరచాలని వారి అభీష్టం మేరకు ఇతరులతో పనులు చేయించుకోవచ్చు అన్నారు. గొల్లప్రోలు పట్టణ పరిధిలో అన్ని సాగునీటి కాలవలకు పనులు చేపట్టాలని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం కాలువల ద్వారా శివారు ఆయకుట్లకు సైతం నీరు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు.కాలువల పనులు చేయకుండా చేసినట్లు ఎవరి ఒత్తిడి తెచ్చిన బిల్లులు చేయవద్దని అధికారులు కోరారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఏఈ పద్మజ, పి బి సి నీటి సంఘం అధ్యక్షుడు దువ్వ కొండబాబు, ఏలేరు నీటి సంఘం ఉపాధ్యక్షుడు ఇంధన శ్రీను, మాజీ నీటిసం అధ్యక్షుడు కడారి బాబ్జి, మాజీ మున్సిపల్ చైర్మన్ శీరం మాణిక్యం,పలువురు కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.



# గ్రామ రాజకీయాల్లో.... దామవరపు రామచంద్రారెడ్డి కీలక పాత్ర

ఒకవైపు ప్రజాసేవ మరోవైపు ఆధ్యాత్మికం.
గ్రామ అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన వైనం.
సాగునీటి సంఘం అధ్యక్షుడిగా పనిచేసి రైతులకు సేవ.
ఆయన మరణం తీరని లోటు అంటున్న జనం.





**ముత్తుకూరు, జూన్ 8 (ప్రజా జ్యోతి)** మండలంలోని బ్రహ్మ దేవి గ్రామపంచాయతీ ఈదుల వారి పాలెం గ్రామానికి చెందిన దామవరపు రామచంద్రారెడ్డి గ్రామ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారు. ఇటీవల ఆయన మృతి చెందగా ఆయన మరణం లోటని పలువురు వ్యాఖ్యానించారు. ఒకవైపు రాజకీయాల్లో కొనసాగుతూ మరోవైపు ఆధ్యాత్మికం వైపు అడుగులు వేసి స్వయంకృషి దిశగా సొంత గ్రామంలోని షిరిడి సాయిబాబా మందిరాన్ని నిర్మాణం చేశారు. ఆయన కృషికి దాతలు తోడు కావడం జరిగింది చివరి శ్వాస వరకు ఆయన సాయిబాబా సేవకు అంకితం అయ్యారు. రాజకీయాల్లో వివాదాలు లేకుండా రాణించి గ్రామాభివృద్ధికి కృషి చేశారు. ఆయన నెలకొల్పిన సాయిబాబా మందిరంలో స్వతహాగా కొన్ని సంవత్సరాలపాటు ఆయన బాబా ఆలయంలో పూజా చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13వ తేదీన వార్షికోత్సవ వేడుకలు దామవరపు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. వార్షికోత్సవ వేడుకల్లో ప్రత్యేక పూజలు జరిపించడంలో ఆయన పాత్ర చాలా అమోఘం.

**రాజకీయాల్లో ఉన్నంత సేపు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు.**

రాజకీయాల్లో ఉన్నంతవరకు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగారు . ఆయన గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల్లో క్రమశిక్షణతో పని చేశారు. తద్వారా ప్రజలకు సేవ చేయడంతో పాటు గ్రామంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. 1993 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. దామవరపు ఆ పార్టీలో పని చేస్తున్నారు. అప్పటి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సివి శేషారెడ్డి పనిచేస్తుండగా ఆయన చేత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయించారు. ఈదులవారిపాలెం గ్రామంలో పశు వైద్యశాల నిర్మాణం చేయించే ప్రక్రియలో చేసిన కృషి ఇప్పటికి మరువలేము. పొట్టెంపాడు గ్రామానికి చెందిన దామవరపు రాధాకృష్ణారెడ్డి భవన నిర్మాణ దాతగా ఉన్నారు. హై స్కూల్ నిర్మాణానికి తక్కువ ధరకే తమ కుటుంబానికి ఉన్న కొంత భూభాగాన్ని అప్పట్లో ఎకరాకు 6000 వేల రూపాయలు వంతున ప్రభుత్వానికి ఇచ్చారు. ప్రాథమిక పాఠశాల నిర్మాణంలో ఎంతో కృషి చేశారు. ప్రస్తుత సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీలో చురుకుగా రాజకీయాల్లో పనిచేసి మంచి వ్యక్తిగా గుర్తింపు పొందారు. సాగునీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికై రైతుల సంక్షేమాన్ని దామవరపు నిర్వహించారు . రైతుల కోసం అనేక సాగునీటి కాలువలు అభివృద్ధి చేయించారు.

# నూతన తహాశీల్దార్ ఓంకారేశ్వర ప్రసాద్ ను కలిసిన యూత్



**హాలహర్వి జూన్ 08,** ప్రజాజ్యోతి హాలహర్వి మండలం నూతన తహాశీల్దార్ యం. ఓంకారేశ్వర ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సోమవారం హాలహర్వి మండల తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ ఓంకారేశ్వర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా పచ్చారపల్లి భగత్ సింగ్ యూత్,బాపురం నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్, సిద్దాపురం ఏపీజే అబ్దుల్ కలాం యూత్, అందరూ కలిసి శాలువా పూలమాలలతో కాకుండా వినూతనంగా నోట్ బుక్కులు, పెన్నులు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి హాలహర్వి మండలంలోని రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ ఓంకారేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా , ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు.దళారులను సంప్రదించకుండా నేరుగా తహాశీల్దార్ కార్యాలయానికి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బాపురం శ్రీరామ్, సిద్దాపురం లేపాక్షి, జనార్ధన,గాదిలింగ పచ్చారపల్లి జనార్ధన తదితర యూత్ పాల్గొన్నారు.

# వీఆర్వో ఆత్మహత్యను నిరసిస్తూ

**తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు అధికారుల వేధింపుల కారణంగానే కర్నూలు జిల్లా వెంకయ్య పాలెం వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ సోమవారం గొల్లప్రోలు తహసిల్దార్ కార్యాలయం వద్ద పలువురు వీఆర్వోలు ఆందోళన వ్యక్తం చేశారు.వెంకయ్యపాలెం విఆర్ఓ హుస్సేన్ డిస్క్ ఆపరేషన్ చేయించుకుని అనారోగ్యంగా ఉన్నప్పటికీ అధికారుల అదనపు బాధ్యతలు అప్పగించి వేధించడంతోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఆర్వోలుపై వేధింపులు మానుకోవాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల మాత్రమే విధుల్లో కొనసాగేలా రెవిన్యూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయాలన్నారు.వీఆర్వోలను మానసికంగా వేధించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని అలాగే సెలవు రోజుల్లో వీఆర్వోలతో పరిపాలన పరమైన ఎటువంటి పనులు చేయించరాదని కోరారు.వెంకయ్య పాలెం విఆర్ఓ మహమ్మద్ హుస్సేన్ మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గొల్లప్రోలు మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు పరమేశ్వర రాజు,కార్యదర్శి పెదిరెడ్ల పద్మ శేఖర్, వీఆర్వోలు వైయస్ మాణిక్యాలరావు, జి వెంకటపతి,ఎం అనంతలక్ష్మి,వై లోవరాజు, వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు డి. తలుపులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయిలు ఆర్థిక చేయూత



కిడ్నీ వ్యాధితో బాధపడుతూ శ్రీకాకుళం లోని కిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర వైద్య చికిత్స పొందుతున్న సుధాకర్ ను ఆదుకునేందుకు కాకినాడ చేయూత సంస్థ ముందుకొచ్చింది... ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం చేయూత సభ్యులు మరియు దాతల నుండి రూ. 1,00,000(ఒక లక్షా రూపాయలు) విరాళాలు సేకరించినట్లు చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.యం. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు .. శ్రీకాకుళం కిమ్స్ లో చికిత్స పొందుతున్న సుధాకర్ ను పరామర్శించి రవికుమార్ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కు ను అందచేశారు...ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు,ఈ సందర్భంగా వైద్య సేవలు అందిస్తున్న కిమ్స్ యాజమాన్యాన్ని,డా.బెందాలం. గౌతమీ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం చేయూత సంస్థ ఇంచార్జ్ గురుగుబెల్లి. భాస్కరరావు, కరీమీ రాజేశ్వరరావు,బోణిగి. శ్యాంకుమార్ ,అంపోలు. షణ్ముఖరావు, తుని నియోజకవర్గం ఇంచార్జి శ్రీరామ్, సుభాన్, తోట స్వామి, వరహాలురావు, సభ్యులు పవన్, సత్య, భార్గవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ బెల్లానకు తమ్మినేని పరామర్శ

**- త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్ష**

**- మాజీ సమితి అధ్యక్షుడు సిరిపురపు వెంకటరమణను పరామర్శించిన మాజీ స్పీకర్**

**చీపురుపల్లి /సంతకవిటి ,ప్రజాజ్యోతి న్యూస్ :** ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురైన రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు, విజయనగరం మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు)ను రాష్ట్ర మాజీ మంత్రి, శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం శనివారం పరామర్శించారు.చీపురుపల్లిలోని బెల్లాన నివాసానికి చేరుకున్న తమ్మినేని, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, ప్రజలతో నిరంతరం మమేకమై ప్రజా సేవలో విశేష గుర్తింపు పొందిన బెల్లాన చంద్రశేఖర్ మునుపటి కంటే మరింత ఉత్సాహంతో తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తూ ధైర్యం చెప్పారు.అనంతరం సంతకవిటి మండలం హోంజరం గ్రామానికి వెళ్లిన మాజీ స్పీకర్, ఇటీవల అస్వస్థతకు గురైన మాజీ సమితి అధ్యక్షుడు సిరిపురపు వెంకటరమణను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకుని సాధారణ జీవన విధానంలోకి రావాలని



ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలంగా సేవలందించిన నాయకులు ఆరోగ్యంగా ఉండాలని, మరింత చురుకుగా ప్రజల మధ్య పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ పరిశీలకులు పిన్నింటి సాయికుమార్,వైఎస్సార్సీపీ పార్టీ కార్యదర్శి (పార్లమెంట్), కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు( లక్ష్మణరావు), రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు, రాష్ట్ర ఇంటెలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ, పొందూరు మాజీ జెడ్పీటీసీ లోలుగు శ్రీరాములు నాయుడు, నాయకులు కోట రమణ, గురుగుబెల్లి ప్రభాకరరావు , పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి





**- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**- కష్టకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధి పొందుతున్న వేలాది కుటుంబాలు**

**- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఎమ్మెల్యే కూన రవికుమార్**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పేద ,మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం పొందూరు పట్టణంలో బ్రాహ్మణ అగ్రహారం వీధిలో ఆరవెల్లి విమల కు రూ. 8,18,175 ,కేశవదాసుపురం గ్రామంలో రూ. గాడు అప్పలరాజు కుటుంబానికి రూ. 48,729 , లక్ష్మీపేట గ్రామానికి చెందిన కోరాడ రాజు కుటుంబానికి రూ. 69,948 ,మల్కాం గ్రామానికి చెందిన బండారు రమణమూర్తి కుటుంబానికి రూ.3,28,400 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే రవికుమార్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కష్టకాలంలో ఉన్న నిరుపేదలకు ఎంతో ఉపయుక్తకరం అని అన్నారు. అనారోగ్యం ,ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాలు ఆర్ధికంగా కుంగిపోకుండా ఆర్ధికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత శ్రద్ధతో అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ,అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటికే వేలాది కుటుంబాలు లబ్ధి పొందాయని ,భవిష్యత్ లో కూడా అర్హులైన ప్రతీ కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి అనకాపల్లి శ్రీనివాస రావు , రిటైర్డ్ ఉపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ , దండా మురళీ , దండా రవి ,కాలేపు శ్రీనివాస రావు , పి రామకృష్ణ , మజ్జిల శ్రీనివాస రావు , మొకర యోగీశ్వర రావు ,మల్కాం మాజీ సర్పంచ్ జాడ శ్రీనివాస రావు ,భాస్కర రావు,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పట్ల అప్రమత్తంగా ఉంచండి..





**మాజీ జెడ్పి విపక్షనేత కరుణం రామ్మోహన్ చౌదరి..**

**కంబదూరు జూన్ జూన్ 8:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మండల కన్వీనర్ శివన్న అధ్యక్షతన బిఎల్ఏ ల సమావేశం నిర్వహించారు . బిఎల్ఏ లకు తెలుగుదేశం పార్టీ నాయకులు దిశా, నిర్దేశం చేశారు. పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి జూలై 14 వ తేదీ వరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ జరుగుతుందని తెలిపారు. ఈ నెల రోజులపాటు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ఓటర్లను సవరణ జాబితాలో(హౌస్ మ్యాపింగ్) పొందుపరుస్తారని వివరించారు. మాజీ జెడ్పి విపక్షనేత కరుణం రామ్మోహన్ చౌదరి, మాట్లాడుతూ సర్వే అధికారులు ఇంటింటికి వెళ్లినప్పుడు స్థానిక బూత్ లెవెల్ ఏజెంట్లు, యూనిట్ ఇన్చార్జిలు వారితో కలిసి వెళ్లాలన్నారు. ఆయా ఇండ్లలో అర్హులైన ఓటర్ల వివరాలను వారికి అందజేసేలా చూడాలన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలిస్తూ స్పష్టమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి కృషి చేయాలని జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని చిత్తశుద్ధితో చురుగ్గా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, దండా వెంకటేశ్వర లు, ఆవుల తిప్పే స్వామి, మారుతి కార్వెంట్ సురేంద్ర,క్లస్టర్ ఇంచార్జ్ తిమ్మరాయుడు, ఎర్రి స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లి రాజా,మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్,మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, బిఎల్ ఏలు, డీలర్లు, మండలంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

**అధికారుల కోసం సచివాలయం వద్ద పడిగాపులు కాస్తున్న ప్రజలు**



బ్రహ్మంగారిమఠం మండలంలోని సోమిరెడ్డి పల్లె సచివాలయం -3 లో సోమవారం సమయం 11:40 నిమిషాలు అయినా కూడా సచివాలయం తెరవకపోవడంపై ఉదయం నుండి ప్రజలు అధికారులు ఎప్పుడు వస్తారా అని ఎదురు చూశారు. ఇంటి వద్ద ఉన్న పనులు సైతం పక్కనపెట్టి సచివాలయంలో తమ పనులను చేసుకుని త్వరగా వెళ్ళు దామని వచ్చిన ప్రజలకు ఎంతసేపటికి అధికారులు రాకపోవడంతో నిరాశతో ఇంటికి పయనం పట్టారు. అధికారులు వస్తారో రారో కూడా తెలియని పరిస్థితిలో ఇక్కడ వ్యవస్థ నడుస్తుంది అనడానికి ఇది ఒక ఉదాహరణ గతంలో కూడా ఈ మండలంలో ఇలాంటి సమస్యలు ఎదురైనప్పటికీ అధికారులల్లో ఏమాత్రం మార్పు రావడం లేదు. సక్రమంగా విధులు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నటువంటి అధికారులపై జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ

**బుట్టాయగూడెం శివాలయంలో ఘనంగా అన్నదానం**

**దాతలుగా నిలిచిన ఆదిత్య స్కూల్ యాజమాన్యం కడియాల వెంకట్ కుటుంబ సభ్యులు**



**ఎటపాక, జూన్ 08 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం బుట్టాయగూడెం గ్రామంలోని శివాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పవిత్ర సోమవారాన్ని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య స్కూల్ యాజమాన్యం కడియాల వెంకట్ కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. వారి సేవా భావాన్ని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భక్తులు మరియు దాతల సహకారంతో ప్రతి సోమవారం ఆలయంలో నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి భక్తులందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. సోమవారం కావడంతో ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

**సైబర్ నేరాలు, గంజాయి, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన**

**మహిళల భద్రతపై ప్రత్యేక సూచనలు**



**ఎటపాక, జూన్ 08 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని కన్నాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం సైబర్ నేరాలు, గంజాయి వినియోగం, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రత అంశాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సీఐ వి. కృష్ణ, ఎస్సై జి. అప్పలరాజు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికాకుండా అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును సురక్షితంగా నిర్మించుకోవాలని కోరారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన చట్టాలు, రక్షణ సేవలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతూరు ఎమ్మార్వో గా అర్జున్ రావు.



**చింతూరు జూన్ 8 ప్రజాజ్యోతి** చింతూరు తహసీల్దార్ గా గుబ్బల అర్జున రావు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఏపీపీఎస్సీ 2018 గ్రూప్ 2 చెందినవారు. గతంలో ప్రొఫెషనరీ డిప్యూటీ తాసిల్దార్ గా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు( రాజమండ్రి)లో పని చేశారు. పదోన్నతి పై చింతూరు తాసిల్దారుగా సోమవారం జాయిన్ అయ్యారు. గతంలో గ్రూప్స్ రాకముందు పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేసినట్లు తెలిపారు.

# రాజ్యసభ అభ్యర్థి సానా సతీష్ బాబుకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శుభాకాంక్షలు




**--ఆమెతో పాటు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు**

**కాకినాడ జిల్లా జూన్ 08(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తెలుగుదేశం పార్టీ తరఫున రాజ్యసభ సభ్యత్వానికి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సానా సతీష్ బాబును ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం అమరావతిలోని అసెంబ్లీ భవనంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వనితా రాణికి సానా సతీష్ బాబు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి విజయవాడకు వెళ్లిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,సానా సతీష్ బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను సమర్థవంతంగా ప్రతినిధ్యం వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే సత్యప్రభ శుభాభినందనలు తెలిపారు.సానా సతీష్ బాబు విజయం సాధించి రాష్ట్రానికి మరింత సేవ చేసే అవకాశం లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో పాటు రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,టీడీపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్, ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,గంటిమళ్ల రాజ్యలక్ష్మి, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్ భూపాలపట్నం ప్రసాద్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,ఏలేశ్వరం టౌన్ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,బద్ది రామారావు,అమరాది వెంకటరావు, తమరాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## నా జీతం - మీ జీవితం: 48 మంది అనాధ చిన్నారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్థిక భరోసా!




**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి) :**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. తనకు డిప్యూటీ సీఎంగా వచ్చే వేతనాన్ని సమాజ సేవకే అంకితం చేస్తూ 'నా జీతం - మీ జీవితం' అనే స్ఫూర్తిదాయక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలోని 48 మంది అనాధ చిన్నారుల భవిష్యత్తుకు ఆయన కొండంత అండగా నిలిచారు. ప్రతినెలా ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున, మొత్తం రూ. 2,40,000 ఆర్థిక సహాయాన్ని పవన్ కళ్యాణ్ స్వయంగా అందిస్తూ వారి చదువుకు, జీవనానికి భరోసా కల్పిస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం పిఠాపురం మండలంలో నివసిస్తున్న 21 మంది చిన్నారులకు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 1,05,000 ఆర్థిక సహాయాన్ని జనసేన నాయకులు పంపిణీ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురం జనసేన పార్టీ కార్యాలయం ద్వారా, పిఠాపురం మండల జనసేన పార్టీ ఇంచార్జ్ వెన్నా జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, జనసేన ముఖ్య నాయకులు కారపురెడ్డి వెంకటేష్, బుర్రా విజయ్, బొజ్జా రాంప్రసాద్, బాల కంద, రామిశెట్టి సూరిబాబు, అమలకంటి వీరబాబు, గ్రామ/వార్డు ఇంచార్జ్ లు, జనసైనికులు మరియు వీరమహిళలు పాల్గొన్నారు. ప్రతి నెలలాగే ఈ నెల కూడా అనాధ చిన్నారులకు సాయం అందించి, బలహీన వర్గాల పట్ల తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్న జనసేనానిపై నియోజకవర్గ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## మండల స్థాయి ఈసీడీ స్క్రీనింగ్‌పై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ





**కూనవరం, జూన్ 8: ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ఏపీటిడబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఈసీడీ స్క్రీనింగ్‌పై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ మల్లిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ మల్లిక మాట్లాడుతూ, 0 నుంచి 3 సంవత్సరాల పిల్లల అభివృద్ధిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన “నవచేతన” మొబైల్ యాప్ వినియోగంపై కార్యకర్తలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల గృహ సందర్శనలు నిర్వహించడం, తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు అందించడం, పిల్లల అభివృద్ధి మైలురాళ్లను పరిశీలించడం, అభివృద్ధిలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ముందుగానే గుర్తించడం వంటి అంశాలను సమర్థవంతంగా నిర్వహించవచ్చని వివరించారు. పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి సంబంధించిన సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేయడం, అవసరమైన సమయంలో వైద్య సేవలు మరియు ప్రత్యేక సహాయం అందేలా చర్యలు చేపట్టడంలో నవచేతన యాప్ కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ఈ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. శిక్షణలో భాగంగా యాప్ నిర్వహణ, ఈసీడీ స్క్రీనింగ్ విధానం, గృహ సందర్శనల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, తల్లిదండ్రులకు అందించాల్సిన సూచనలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో భవాని, గెస్ట్ సూపర్వైజర్ ప్రియాంక, ప్రాజెక్టు సూపర్వైజర్లు నయోమీరాణి, పద్మావతి పాల్గొని కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణలో పాల్గొన్నారు.

### తమను దూషించిన వారు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి.

**కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.**

**లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.**

తమను దూషించిన సెంట్రింగ్ కార్మిక సంఘాల పై చర్యలు తీసుకోవాలంటూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఆగ్రహం వ్యక్తమైంది. పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కార్మికులు సోమవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నిర్మాణ రంగంలో రక్తాన్ని చెమటగా మార్చే కార్మికులను దళారీలు, మోసగాళ్లు అంటూ సెంట్రింగ్ కార్మిక సంఘాలు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కార్మిక లోకం భగ్గుమంది.భవన నిర్మాణ కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడితే సహించేది లేదని మేస్త్రీల సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు. ఘట్కేసర్ సర్కిల్, 8వ డివిజన్ పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సోమవారం ఉదయం నుంచే వాతావరణం వేడెక్కింది. తమను దుర్భాషలాడిన సెంట్రింగ్ సంఘాల వారికి వ్యతిరేకంగా కార్మికులు రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప కాలనీ భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం అధ్యక్షుడు తిరుమలయ్య మాట్లాడుతూ... రాత్రింబవళ్లు కష్టపడి భవనాలు నిర్మించే కార్మికులను కొందరు నోటికొచ్చినట్లు దూషించడం దారుణమన్నారు.ఈ నిరసన కేవలం కాలనీకే పరిమితం కాదని, రాష్ట్ర రాజధాని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహా ధర్నాకు మద్దతుగా ఈ ర్యాలీ చేపట్టామని నేతలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మేస్త్రీల సంఘం పెద్దలు, కార్మిక సంఘాల నేతల సూచనల ప్రకారం... న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, అవసరమైతే నిర్మాణ పనులన్నింటినీ బంద్ చేసి నిరసనను ఉధృతం చేస్తామని కార్మిక నేతలు ఘాటుగా హెచ్చరించారు.

## రెండు కిడ్నీలు దెబ్బతిన్న బాధితురాలికి అండగా నిలిచిన దాతలు

**- రాష్ట్ర వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు**

**విజ్ఞప్తి స్పందించి ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకొచ్చిన పలువురు**




**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ న్యూ ఆర్.ఆర్ కాలనీకి చెందిన అప్పురుబోతు రాజీ రెండు కిడ్నీలు దెబ్బతినడంతో తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతుంది.ఆమె చికిత్స కోసం భారీ మొత్తంలో ఖర్చు అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు బాధితురాలి అనారోగ్య పరిస్థితిని ఇటీవల జరిగిన ఓ సమావేశంలో వివరించారు. తన వంతు సహాయంగా రూ. 20 వేలు రూపాయలు అందజేయగా , ఎర్నింటి సంతోష్ 5,500 , న్యూ పున్నమి హోటల్ ఒనర్ (తగరపువలస) 5,000 ఎరుబోతు బ్రదర్స్ సన్నీ సంతోష్ సురేష్ 5 ,000 , ఎర్నింటి గోవింద్ 3,000 , జయంత్ 3000 ,జరజపు వెంకటేష్ 3000, సంకురుబుక్త ప్రేమ్ 2500, కంటుబుక్త ప్రశాంత్ 2,000 జగిరపు నారాయణ రాములమ్మ 1000 పలువురు దాతలు స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని బాధితురాలికి అందించారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పలువురు ఆర్థిక సహకారం చేయడం అభినందించదగ్గ విషయం అని , మరింత మంది ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేయాలని అందించాలని కోరారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో వైద్య సహాయం కోసం ఎదురుచూసేవారికి సమాజం అండగా నిలవడం ఎంతో అవసరమని తెలిపారు.

## మత్తు రహిత సమాజం లక్ష్యంగా రాయచోటి పోలీసుల ప్రత్యేక తనిఖీలు




**రాయచోటి జూన్ 08 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా మరియు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా కటిక నోహిద్ వయస్సు 20 సంవత్సరాలు తండ్రి ఫయాజుద్దీన్, నివాసం ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, రాయచోటి పట్టణం, అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని రాపిడ్ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు.ప్రభుత్వం అందజేసిన డ్రగ్ టెస్ట్ కిట్ ద్వారా పరీక్షించగా గంజాయి వినియోగం చేసినట్లు పాజిటివ్ ఫలితం రావడంతో అతనిపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ బి.వి. చలపతి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గంజాయి, మత్తు మాత్రలు లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ బి.వి. చలపతి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్సైలు శ్రీ విష్ణువర్ధన్ , శ్రీ మహమ్మద్ జహీర్, పోలీసు సిబ్బంది మరియు ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## బాపట్లలో సేవలు సంతృప్తినిచ్చాయి: ఆర్డీఓ పి. గ్లోరియా



**బాపట్ల జూన్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో 21 నెలలపాటు విధులు నిర్వహించడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని బదిలీపై వెళుతున్న ఆర్డీఓ పి. గ్లోరియా పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్వాసుదేవ, జాయింట్ కలెక్టర్ భావన, డీఆర్వో గంగాధర్ గౌడ్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందించిన సహకారంతో బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించగలిగానని తెలిపారు. బాపట్లలో పనిచేసిన కాలం తనకు మధురమైన అనుభూతులను మిగిల్చిందన్నారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఆర్డీఓగా గ్లోరియా అందించిన సేవలను కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రెవెన్యూ పరిపాలన, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు.ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, కార్యాలయ పరిపాలనలో పారదర్శకతకు ఆమె విశేష ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అనంతరం అధికారులు, సిబ్బంది గ్లోరియాను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. విజయమ్మ, గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్, సమాచార శాఖ ఏడీ వెంకటరమణ, తహసీల్దార్లు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,